జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem STRUGGLE FOR JUSTICE TV

సామాన్యుడి ఆయుధంగా

సంపుటి - 07 | సంచిక 212 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం, 02, జులై 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్

స్పా సెంటర్లపై.. దాడులు ఎక్కడ!



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

ప్రధాన నగరాల్లో స్పా సెంటర్ల ఏర్పాటు

నియమాలకు విరుద్ధంగా నడుస్తున్న పట్టింపు లేని ప్రభుత్వాలు

అరకొర అనుమతులతో లగ్జరీగా నడుపుకుంటున్నారు

స్పా సెంటర్ ల పేరు మీద సెక్స్ రాకెట్స్ నడుపుతున్నట్టు సమాచారం

మసాజ్ సెంటర్లా మనీ వ్యాపారాలా.. సమాజాన్ని బ్రష్టు పట్టిస్తున్న మసాజ్ సెంటర్లు

యువతను పాడు చేస్తూ దండా నడిపిస్తున్నారు

సిటీలో అరకొర దాడులు జరిగాయి

రాష్ట్రవ్యాప్తంగా నడుస్తున్న స్పా సెంటర్లకు అనుమతులు ఉన్నాయా

ఓయో రూముల్లో యువత వికృత చేష్టలు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయి

స్పా సెంటర్లలో అనుమతులు ఏంటి నడుస్తున్న కార్యకలాపాలు ఏంటి

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తెలంగాణ సమాజాన్ని అప్రతిష్ట పాలు చేయడానికి స్పా సెంటర్ల రూపంలో తీవ్రమైన మోసం జరుగుతుందని డాక్టర్ బరిగెల శివ హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్పా సెంటర్లు ప్రధాన ప్రాంతాల్లో నడిపించబడుతూ సమాజాన్ని అవమానపరుస్తున్నారని హెచ్చరించారు. మసాజ్ సెంటర్లలో యువత సెక్స్ రాకెట్లు నడుపుతున్నారని చాలాచోట్ల బయటపడుతుండడంతో స్పా సెంటర్లకు అనుమతులు కేటాయించిన అధికారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసలు కైతే స్పా సెంటర్లలో సేద తీర్చుకోవడం కోసం మసాజ్ చేయించుకోవడం కోసం ఉపయోగించే విధానాలను కొనసాగించాల్సిన స్పా సెంటర్స్ యజమానులు మసాజ్లతో పాటు సెంటర్లను ఆశ్రయిస్తున్న వ్యక్తులకు మహిళలను,యువతీలను ఎరగా చూపిస్తూ అన్ని రకాల సౌకర్యాలు అన్ని రకాల సౌలభ్యాలు కల్పిస్తూ రహస్య వ్యభిచార కొంపలను నడుపుతున్నారని తీవ్రంగా హెచ్చరించారు.

హైదరాబాదులో కొన్ని ప్రధాన సెంటర్లలో ఇప్పటికే స్పా సెంటర్లపై దాడులు జరిగాయని మహిళా ఉన్నత పోలీసు అధికారులు ఒక్కసారిగా స్పా సెంటర్లపై ఉక్కు పాదం మోపి వాళ్లు సెంటర్లలోని ఆకృత్యాలకు పాల్పడుతున్న వ్యక్తులను పట్టుకొని శిక్షించారని ఆయా ప్రధాన సెంటర్లలో కొన్నింటిని మూసివేసారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన నగరాలలో కొనసాగుతున్న స్పా సెంటర్ల దందా దినదినానికి పెరిగిపోతుండడం వల్ల యువత చదువు పట్ల ఆసక్తి మానేసి స్పా సెంటర్లలో సేదతీరుతూ యువతులతో జల్సాలాడుతున్నట్లుగా రాష్ట్ర ప్రజలు స్పా సెంటర్లను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. ఇంతకుముందు ఓయో రూములలో ఇలాంటి ఆకృత్యాలు జరిగేవని ఓయో రూములు పరిమితులు దాటి ప్రవర్తిస్తుండడంతో పోలీసు వ్యవస్థ ఎక్కడికి అక్కడ కట్టుదిట్టం చేసి కఠినంగా వ్యవహరిస్తూ ఓయో సెంటర్లపై ఆధార్ లింకుతో పాటు అనుమతులను కట్టుదిట్టం చేయడంతో ఓయో రూముల దందా కాస్త తగ్గిందని ఆలోపే స్పా సెంటర్ల రూపంలో మరో దందా మొదలైందని మొత్తం

- మిగతా 2లో..

అనలాగ్, మెగా సంస్థల సంయుక్త భాగస్వామ్యం

ట్రాఫిక్ తదితర సమస్యలపై చెక్ పెట్టే సాంకేతికత

సిఎం రేవంత్‌తో భేటీ అయినా మేఘా కృష్ణారెడ్డి

అన్‌లాగ్ సిఇవో అలెక్స్ కిప్‌మాన్

2

ఇజ్జత్ పోయేదానికి ఢిల్లీకి ఎందుకు వెళ్లాలి

తెలంగాణను పదేపదే కించ పరుస్తున్న రేవంత్

కాళేశ్వరంపై ప్రపంచమంతా అభినందిస్తే...విమర్శలా

కోటి ఎకరాల మాగాణంగా కెసిఆర్ తీర్చిదిద్దారు

బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనపై మేం చర్చకు సిద్ధమే

తేదీ సమయం చెబితే రావడానికి రెడీగా ఉన్నాం

మీడియా సమావేశంలో రేవంత్‌కు కెటిఆర్ సవాల్

7

ఆదాయ సమీకరణపై దృష్టి సారించండి

ఆదాయం పెంపు, నిధుల సమీకరణలో నిర్లక్ష్యం వీడాలి

శాఖల వారీగా సామర్థ్యాన్ని పెంచుకోవాలి

అధికారులకు సిఎం రేవంత్ దిశానిర్దేశం

7

మహారాష్ట్రలో బాబ్లీ గేట్లు ఎత్తివేత

నిజామాబాద్,జూలై1(జై భీమ్ న్యూస్):

మహారాష్ట్రలోని ఎగువ గోదావరి నదిపై నిర్మించిన బాబ్లీ గేట్లను సెంట్రల్ వాటర్ కమిషన్ (సిడబ్ల్యుసి), మహారాష్ట్ర, తెలంగాణ ఇరిగేషన్ అధికారుల సమక్షంలో 14 గేట్లను ఎత్తివేశారు. బాబ్లీ ప్రాజెక్టులో నీటి నిల్వ స్వల్పంగా ఉండడంతో తెలంగాణ ప్రాంతానికి కేవలం 0.20 టిఎంసిల వరద మాత్రమే వచ్చింది. ఈ దశాబ్ద కాలంలో ఎగువ గోదావరి నుంచి ఇంత తక్కువ మొత్తంలో వరద రావడం ఇదే తొలిసారి అని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. ఎత్తిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లు అక్టోబర్ 28వ తారీఖు వరకు తెరిచి ఉంటాయి. అంతర్ రాష్ట్ర జలవివాదాలు నేపథ్యంలో సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఏటా వర్షాకాలంలో, ఎండాకాలంలో బాబ్లి గేట్లను ఎత్తి దిగువకు వరద వదిలిపెడుతున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా సామాన్యుడి ఆయుధంగా Jai Bheem TV

ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీలపై కలెక్టర్ డా. సత్య శారద ఆకస్మిక తనిఖీ

వరంగల్, 1 జూలై 2026 (జై భీమ్ న్యూస్)

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు మెరుగైన విద్య, నాణ్యమైన పోషకాహారం, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ డా. సత్య శారద బుధవారం ఖానాపూర్ మండలంలోని అశోక్‌నగర్, మనుబోతుల తండా గ్రామాల్లోని భవిత కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంబంధిత శాఖల అధికారులతో కలిసి పాఠశాలల నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజన నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించారు. పర్యటనలో అశోక్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రానికి తాళం వేసి ఉండటాన్ని గమనించిన కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సంబంధిత జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి (డీడబ్ల్యూఓ) నుంచి వెంటనే వివరణ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సేవలు నిర్దేశిత సమయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్, ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారమే నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి, ఆహారం నాణ్యత, విద్యాబోధన, మధ్యాహ్న భోజనం ప్రతిరోజూ ఎలా అందుతోందనే విషయాలను విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మరుగుదొడ్ల సమస్య ఉందని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, సమస్య పరిష్కారానికి అవసరమైన ప్రతిపాదనలు, అంచనా నివేదికను వెంటనే సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కూడా ఆదేశించారు. మనుబోతుల తండా ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో బెంచీల కొరతను గుర్తించిన కలెక్టర్, కేజీబీవీలలో అందుబాటులో ఉన్న బెంచీలను వెంటనే ఆయా పాఠశాలలకు తరలించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశాలు జారీ చేశారు. అదే గ్రామానికి చెందిన మహిళలు తమ ప్రాంతానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కలెక్టర్‌ను కోరగా, వారి విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, ఖానాపూర్ తహసీల్దార్ శ్రీనివాస్, డీఎస్ఓ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

హలో రైతన్న - ఛలో ఏలూరు

ఆటోల ప్రచారం యాత్ర ప్రారంభం..

ఏలూరు జులై 1 (జై భీమ్ న్యూస్):

ఈనెల 3,4,5 తేదీల్లో ఏలూరులో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభలు సందర్భంగా జులై 3న జరుగుతున్న హలో రైతన్న –చలో ఏలూరు కార్యక్రమం విజయవంతం కోసం ఆటోల ప్రచార యాత్రను బుధవారం ప్రారంభించారు. ఏలూరు పవర్ పేట లోని ఉద్దరాజు రాజు రామం భవనం నుండి ప్రారంభమైన యాత్రను సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్. లింగరాజు, సీనియర్ నాయకులు కంది విశ్వనాధం రైతు సంఘం జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 3న ఏలూరులో జరుగుతున్న హాలో రైతన్న – చలో ఏలూరు కార్యక్రమం సందర్భంగా మధ్యాహ్నం 2 గంటలకు జూట్ మిల్లు సెంటర్ నుండి రైతు మహా ప్రదర్శన అనంతరం 3 గంటలకు జిల్లా కలెక్టరేట్ వద్ద ఉన్న ఇండోర్ స్టేడియం గ్రౌండ్ లో బహిరంగ సభ జరుగుతుందని చెప్పారు. అన్ని పంటల రైతులు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. అఖిల భారత రైతు సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. అన్ని పంటల రైతులకు కనీస ధరలు రాక నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేసి మద్దతు ధరలు పెంచాలని డిమాండ్ చేశారు. పొగాకు, ఆక్వా, ఆయిల్ పామ్, కోకో, వరి, కూరగాయలు, పాడి,పౌల్ట్రీ తదితరు అన్ని పంటల రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి ఎన్ వి డి ప్రసాద్, పంపన రవికుమార్, ఎస్.సాయి కృష్ణ, కోటేశ్వరరావు పలువురు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

కాడెద్దుల మృతి బాధ కలిగించింది

అమరావతి,జూలై 1(జై భీమ్ న్యూస్):

పశువులను సంపదగా భావిస్తాం. రైతన్నకు వెన్నుదన్నుగా ఉండేవి కాడెద్దులు. కుటుంబ సభ్యుల్లా భావించే రెండు ఎద్దులు తుంగభద్ర నదిలో ప్రమాదవశాత్తూ చనిపోవడం ఎంతో బాధ కలిగించింది. అన్నదాతకు పవిత్రమైన రోజైన ఏరువాక పౌర్ణమి నాడు ఇవి మృతి చెందడం, ఆ యజమాని కుటుంబం ఆవేదనతో విలపించడం నన్నెంతో కలిచివేసింది. ఎడ్లు లేని లోటు పూడ్చలేనిదైనప్పటికీ...వాటి యజమాని అయిన కర్నూలు జిల్లా మంచాలకు చెందిన కురవ సురేష్ కుటుంబానికి ప్రభుత్వం తరపున పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఇప్పటికే ఆదేశించాను. ప్రాణంలా చూసుకునే ఎడ్లను కోల్పోయిన ఆ కుటుంబానికి కొంత సాయంగా నిలవాలని సూచించాను

"స్పా" సెంటర్లపై దాడులు ఎక్కడ

మొదటి పేజీ తరువాయి

మీదుగా యువతను పాడు చేసే రహస్య వ్యాపారాలు మాత్రం గుట్టు చప్పుడు కాకుండా నడుస్తున్నాయని చదువుకుంటున్న యువతను పాడు చేయడం కోసం నడుపుతున్నట్లుగా ఆయా ప్రాంతాల్లోని ప్రజలు తీవ్రమైన అనుమానాలను వ్యక్తం చేస్తూ హెచ్చరిస్తున్నారన్నారు.స్పా సెంటర్లలో అనుమతులు పొందుకుంటున్న యజమానులు అనుమతులు పొందుకున్న పరిమితులు ఒకరకంగా ఉంటుండగా స్పా సెంటర్లలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించబడే విధంగా సెంటర్ లను వాళ్లు పొందుకున్న అనుమతులకు వ్యతిరేకంగా సుందరీకరణగా తయారుచేసి యువతను ఆకర్షించే పనిలో ఉంటున్నారని మసాజ్ సెంటర్ల రూపంలో జరుగుతున్న ఈ రహస్య వ్యవహారాలను కట్టడి చేయడంలో ప్రభుత్వాలే కాకుండా పోలీస్ వ్యవస్థ కూడా పూర్తిగా విఫలమవుతున్నట్లుగా కనిపిస్తుంది అన్నారు.కొన్ని సెంటర్లకు అనుమతులు ఉన్నాయని బహిరంగంగా ప్రచారాలు చేసుకుంటూనే సెంటర్లలలోపల జరుగుతున్న రహస్య వ్యభిచార వ్యాపారాలను నియంత్రించబడకుండా అన్ని శాఖలను ప్రలోభాలకు లొంగదీసుకుంటున్నట్లుగా రాష్ట్ర ప్రజలు చివాట్లు పెడుతున్నారు అన్నారు.కొన్ని ప్రాంతాల్లో స్పా సెంటర్లపై మసాజ్ సెంటర్ లపై ఓయో రూములపై ఉక్కు పాదం మోపుతున్న పోలీస్ అధికారులు వాటిని కట్టుదిట్టమైన చర్యలుగా మలిచే సందర్భంలో రాజకీయ ఒత్తిళ్లకు వ్యతిరేకంగా చేయలేక రాజకీయ నాయకుల పైరవీలతో చర్యలు తీసుకునే సందర్భాల్లో పట్టింపు లేకుండా వదిలేస్తున్నారని మొత్తం మీదుగా యువత జీవితాన్ని మరో రకమైన వ్యాపారానికి అలవాటు చేస్తున్న స్పా సెంటర్ల యజమాన్యాలకు రాజకీయ నాయకుల రూపంలో మరో రకమైన మోసం జరుగుతుందన్నది తెలంగాణ ప్రజలు బలంగా విశ్వసిస్తున్న మాటగా గుర్తు చేశారు.

పైసా వ్యాపారం పరువు తీస్తుంది..

స్పా సెంటర్లలో నడుస్తున్న రహస్య వ్యభిచార క్రియల వల్ల తెలంగాణ సమాజం పరువు పోతుందన్నది పోలీస్ అధికారులు బహిరంగంగా హెచ్చరిస్తున్నప్పటికిని కొన్ని ప్రాంతాల్లో దాడులు చేసి కఠినమైన కేసులు పెడుతున్నప్పటికిని ప్రధాన సెంటర్లలోని కొన్ని స్పా కేంద్రాలను మూసివేస్తూ సీజ్ చేస్తున్నప్పటికిని రోజుల వ్యవధిలో మరల తిరిగి ప్రారంభించుకుంటూ అదే స్థానాల్లో అదే రకమైన రహస్య దందాను నడిపిస్తూ చర్యలు తీసుకుంటున్న అధికారులకు పరోక్ష సవాళ్లు విసురుతుండడం రాజకీయ నాయకుల పనేనంటూ హెచ్చరించారు.ఒకవైపు ఓయో రూములు మరోవైపు స్పా సెంటర్లు ఇంకొన్ని చోట్ల లాడ్జిలు, అన్నిటికి మించి ప్రధానచోట్ల రిసార్టులు ఏర్పాటు చేసుకొని యువత జీవితాన్ని వ్యభిచారాలకు వాడుకుంటూ కష్టమర్ల దగ్గర పెద్ద మొత్తంలో డబ్బులు సంపాదించుకుంటున్నారని ఈ రకమైన రహస్య కుంపటీలను కొంతకాలంగా తెలంగాణ రాష్ట్రంలో గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్నప్పటికిని ప్రభుత్వం ప్రభుత్వ స్థాయిలో కఠినంగా వ్యవహరించకపోవడం మరో రకమైన మోసంలా కనిపిస్తుందన్నారు.తెలంగాణ సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తూ పైస సంపాదన కోసం యువత జీవితాలను పాడు చేసే వ్యాపారాలను ఎంచుకుంటున్న స్పా సెంటర్ల యాజమాన్యాలపై ఉక్కు పాదం మోపితే తప్ప సమాజం పరువు నిలబడేదనేది స్పష్టంగా అర్థమవుతుందన్నారు.పైగా ఆయా సెంటర్లో యజమాన్యాలు అధికారులపై చెలాయించే స్థాయికి రాజకీయ సహకారాన్ని ఉపయోగిస్తున్న తీరు తీవ్రంగా ఖండించనైనదని గుర్తు చేశారు.పోలీస్ అధికారులకు ఇలాంటి సెంటర్లపై చర్యలు తీసుకుంటే రాజకీయ పలుకుబడితో అధికార పోస్టింగ్లు పోతాయి ఏమోనన్న భయంతో కొన్ని ప్రాంతాల్లో చర్యలు నిలుపుదల చేస్తున్నారని మరికొన్ని ప్రాంతాల్లో మాత్రం అధికారిక పోస్టింగులు ఉండిన ఊడిపోయిన ఒకటేనని భావిస్తూ ఇలాంటి రహస్య దందాపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూ సమాజానికి నిలువెత్తు సాక్షాన్ని గుర్తుగా నిలుపుతున్నారని అన్నారు.సమాజంలో పైస సంపాదించుకోవడం కోసం ఇంతటి దుర్మార్గమైన క్రియలను సునాయస మార్గంలో కొనసాగించుటకు ప్రజాభిప్రాయాలతో సంబంధం లేకుండా అధికారుల అభిప్రాయాలతో సంబంధం లేకుండా ప్రభుత్వ కార్యాలయ అభిప్రాయాలతో సంబంధం లేకుండా ప్రజల్ని మోసగించి యువత జీవితాలను నాశనం చేస్తూ దిక్కుమాలిన వ్యాపారాలు చేయడం కంటే కూలినాలి పనులు చేసుకుని బ్రతకడం చాలా మేలు రకమని హెచ్చరించారు.ప్రజలను ప్రభుత్వాలను మోసగిస్తూ రహస్యంగా వ్యాపారాలు చేసుకోవడం ఏమోగానీ యువత మానప్రాణాలను పనంగా పెడుతూ వ్యాపారాలు చేయాలనే దుర్బుద్ధి కలగడమే తెలంగాణ ప్రాంతం పై వ్యాపారస్తుల క్రూరత్వం తేట తెల్లగా కనిపిస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బయటి రాష్ట్రాల కల్చర్ను బలవంతమైన కోణంలో అభివృద్ధి పరచాలని ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో ఇలాంటి రహస్య వ్యాపారాలు నడిపిస్తున్నటువంటి వ్యక్తులు యాజమాన్యాలు తెలంగాణ ప్రాంతానికి చెందినవారా... బయట రాష్ట్రాల ప్రాంతాలకు చెందినవారా....ఎవరు గమనించలేకపోతున్నారన్నారు.వాస్తవ అవాస్తవాలు పసిగట్టాల్సి వచ్చినప్పుడు ఇలాంటి తప్పుడు వ్యాపారాలకు పాల్పడే వ్యక్తులు ఇక్కడి ప్రాంతంలోని వారైనా ప్రాంతీయేతరులైన కఠినంగా శిక్షించాల్సిందేనంటూ ప్రభుత్వాన్ని కోరారు.నియమాలకు విరుద్ధంగా ప్రధాన ప్రాంతాల్లో నడిపించబడుతున్న స్పా సెంటర్లను ఓయో రూములను రిసార్ట్ సెంటర్లను,తక్షణమే మూసివేయాలని ఆ విధంగా చర్యలు చేపట్టడం కోసం ప్రభుత్వం పూర్తిస్థాయి అధికారాన్ని ఉపయోగిస్తూ పోలీస్ వ్యవస్థచే సంబంధిత అధికార వ్యవస్థలచే అలాంటి సెంటర్లపై ఉక్కు పాదం మోపబడే విధంగా దాడులు నిర్వహిస్తూ యువత ప్రాణాలను తెలంగాణ పరుగును కాపాడాలని తెలిపారు.ఎక్కువగా ప్రైవేట్ హాస్టల్లో చదువుకుంటున్న యువతి యువకులు స్పా సెంటర్లకు మసాజులు చేయించుకోవడం కోసం ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారని గుర్తు చేస్తూ స్పా సెంటర్ల నిర్వహణపై ఎప్పటికప్పుడు నిఘా వేస్తూ ఎప్పటికప్పుడు కఠినంగా వ్యవహరిస్తూ ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటే తప్ప తెలంగాణ పరువు నిలబడదనేది వాస్తవం అన్నారు.పైస సంపాదించుకోవడం కోసం ఇలాంటి దిక్కుమాలిన, దరిద్రమైన వ్యాపారాలను కొనసాగించడం తెలంగాణలో పరువు తక్కువతనంగా భావించాల్సి ఉంటుందన్నారు.అదే సందర్భాల్లో రహస్యంగా నడుపుతున్న సెంటర్లలో ఎక్కువ శాతం అధికారులకు సెంటర్ల యాజమాన్యాల నుండి వాటాలు ముడుతున్నాయన్నట్లుగా ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తుండగా వాటిని నివృత్తి పరచాల్సిన ప్రభుత్వ శాఖలు ప్రభుత్వం అధికారులు రాజకీయ నాయకులు తమదైన శైలిలో కట్టడి చేయలేకపోతున్నారనేది స్పష్టంగా అర్థం అవుతుందన్నారు.విద్యా సంవత్సరం ప్రారంభించబడిందని గుర్తు చేస్తూ యువత బాగోగులను యువత చదువును యువత ఎదుగుదలను రక్షించాల్సిన ప్రభుత్వం ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు తలపెడుతున్న సెంటర్లను పూర్తిగా నిర్మూలించాలని గుర్తు చేశారు.

అనలాగ్, మెగా సంస్థల సంయుక్త భాగస్వామ్యం

ట్రాఫిక్ తదితర సమస్యలపై చెక్ పెట్టే సాంకేతికత
సిఎం రేవంత్‌తో భేటీ అయినా మేఘా కృష్ణారెడ్డి
అన్‌లాగ్ సిఇవో అలెక్స్ కిప్‌మాన్

హైదరాబాద్,జూలై1(జై భీమ్ న్యూస్):

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో అనలాగ్ వ్యవస్థాపకుడు, సీఈఓ అలెక్స్ కిప్‌మాన్, మెగా ఇంజనీరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ ఎండీ పి. కృష్ణారెడ్డి ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో సమావేశమయ్యారు. సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారు కె. రామకృష్ణారావు, ఇన్వెస్ట్ సీఈఓ, హైదరాబాద్ మెట్రోరైల్ అదనపు ఎండీ బి. అజిత్ రెడ్డి పాల్గొన్నారు. అనలాగ్, మెగా సంస్థల సంయుక్త భాగస్వామ్యంలో చేపడుతున్న ప్రాజెక్టుల పురోగతిపై ఈ సందర్భంగా చర్చించారు. అనలాగ్, మెగా సంస్థల సంయుక్త భాగస్వామ్యంలో భవిష్యత్తరాలకు అవసరమైన మేధోపరమైన మౌలిక సదుపాయాలు, ఫిజికల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరిష్కారాలపై తమ ఆలోచనలను సమావేశంలో వివరించారు. హైదరాబాద్ ట్రాఫిక్ పైలట్ ప్రాజెక్టు వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు. నగరంలో ఎదురయ్యే సమస్యలకు సత్వర పరిష్కారానికి దోహదపడే సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై వారు సమావేశంలో వివరించారు. గరంలో అత్యాధునిక ఫిజికల్ ఇంటెలిజెన్స్ ప్లాట్ ఫామ్స్ వినియోగం వల్ల ప్రయోజనాలను తెలిపారు.సెన్సర్లు, రోబోటిక్స్ వంటి ఫిజికల్ ఇంటెలిజెన్స్ వినియోగం ద్వారా సురక్షితమైన, సమర్థవంతమైన, వేగంగా స్పందించే పట్టణ రవాణా వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి ఎలా తోడ్పుతుందన్న అంశాలను వివరించారు. ట్రాఫిక్ రద్దీని గుర్తించి తదనుగుణంగా సిగ్నళ్ల వ్యవస్థ, నీటి లీకేజీలను ముందుగానే గుర్తించి మరమ్మతులు చేపట్టడం, అవసరానికి అనుగుణంగా విద్యుత్ వినియోగాన్ని నిర్వహించడం, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలకు మార్గం సుగమం చేయడం వంటి కాగ్నిటివ్ సిటీస్ రూపకల్పనకు ఉన్న విస్తృత అవకాశాలను సమావేశంలో సమావేశంలో వివరించారు. వేగంగా పెరుగుతున్న పట్టణాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, ప్రభుత్వాల కార్యనిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించడం, పౌరులకు అందించే సేవలను మరింత మెరుగుపరచడం, అలాగే డేటా ఆధారిత మౌలిక సదుపాయాల ప్రణాళికకు ఎలా దోహదపడతాయో ఇరు సంస్థలు వివరించాయి. సందర్భంగా ముఖ్యమంత్రి ఇటు సంస్థలకు పలు సూచనలు చేశారు.హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఇంటిగ్రేట్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా సిగ్నల్స్ పనిచేసే విధానాన్ని తీసుకురావాలన్నారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించేలా ఎఐ కి అనుసంధానించాలని సీఎం సూచించారు. మావేశం అనంతరం ముఖ్యమంత్రి గారి సమక్షంలో అనలాగ్, ఎంఈఐఎల్ సంయుక్త భాగస్వామ్యంతో అవగాహన ఒప్పందం కుదిరింది. పరస్పరం సాంకేతిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడం, ఆవిష్కరణల ఆధారిత మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ ఒప్పందం కీలకంగా మారుతుంది.



భవన నిర్మాణ రంగ కార్మికుల పిల్లలకు....

స్కిల్ అప్‌గ్రేడేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాం

ఏలూరు, జూలై 1 (జై భీమ్ న్యూస్) :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు, కార్మిక శాఖ తరపున భవన నిర్మాణ పిల్లలకు మెరుగైన భవిష్యత్‌కై ఇండస్ట్రీ రెడీ ఆన్‌లైన్ స్కిల్ అప్‌గ్రేడేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాంను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉప కార్మిక కమీషనర్ డి. శ్రీనివాస్ తెలిపారు. భవన నిర్మాణ సభ్యత్వ కార్డు కలిగి ఉన్న కార్మికుల పిల్లలకు ఈ శిక్షణకు అర్హులన్నారు. కార్యక్రమంలో భాగంగా ఈ శిక్షణకు సంబంధించిన బ్రోచర్‌ను శ్రీనివాస్ విడుదల చేసారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల పిల్లలు ఎవరైతే డిప్లొమా, డిగ్రీ, బిటెక్ తదితర విభాగాలలో చదువుతున్నారో వారికి ఉచితంగా ఈ శిక్షణలో నమోదు చేసుకుని ఉచిత ఆన్లైన్ కోర్సు చదువుకోవచ్చని తెలిపారు. ఈ కోర్సులు అన్ని ప్రీ రికార్డ్డ్ వీడియో తరగతులు కావున విద్యార్థులు వారి ఖాళీ సమయాలలో ఇంటి వద్దనే మొబైల్‌లో నేర్చుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, భవన నిర్మాణ కార్మికుల యూనియన్ సభ్యులు రత్నబాబు, సత్యనారాయణ, దుర్గారావు, బత్తిన శ్రీనివాసరావు, లింగంపల్లి శ్రీనివాసరావు, పి. గోపాలకృష్ణ, లతీఫ్‌లతో పాటు అన్లైన్ ట్రైనింగ్ సీనియర్ మేనేజర్ మధుమోహన్ , కోఆర్డినేటర్ దాసరి రాజేంద్ర పాల్గొన్నారు.

వరంగల్ నూతన పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎన్. శ్వేతా రెడ్డి

ప్రజలకు చేరువగా సమర్థవంతమైన పోలీసింగ్‌కు హామీ

ప్రజల భద్రతకు పెద్దపీట... శాంతిభద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యం

వరంగల్, 1 జూలై 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన పోలీసు సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని వరంగల్ నూతన పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తూ అందుబాటులో ఉండే ప్రజా పోలీసింగ్‌ను అమలు చేస్తామని ఆమె పేర్కొన్నారు. బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎన్. శ్వేతా రెడ్డి ఉదయం పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి చేరుకోగా సాయుధ పోలీసు బలగాలు గౌరవ వందనం సమర్పించాయి. అనంతరం కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాజీ పోలీస్ కమిషనర్ నుంచి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనరేట్ అధికారులు, సిబ్బంది ఆమెకు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతల స్వీకరణ అనంతరం డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఇతర అధికారులు, పోలీసు సిబ్బంది నూతన కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా మొక్కలను, జ్ఞానానికి ప్రతీకగా నోట్‌బుక్‌లను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతా రెడ్డి మాట్లాడుతూ ప్రజల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణ, మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, ట్రాఫిక్ నిర్వహణ, మాదకద్రవ్యాల నిర్మూలన, సంఘ విద్రోహ కార్యకలాపాల అరికట్టడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందిస్తామని ఆమె తెలిపారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు సహా ప్రతి పౌరుడు నిర్భయంగా జీవించే వాతావరణం కల్పించడం పోలీసు శాఖ బాధ్యత అని అన్నారు. ప్రజలు పోలీసు శాఖపై విశ్వాసం ఉంచి తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులు, సామాజిక శాంతికి భంగం కలిగించే ఘటనలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే సమర్థవంతమైన పోలీసింగ్ సాధ్యమవుతుందని, పోలీసు–ప్రజల మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేస్తూ కమ్యూనిటీ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతి, భద్రతలను మరింత పటిష్టం చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించేందుకు కమిషనరేట్ యంత్రాంగమంతా సమిష్టిగా పనిచేస్తుందని నూతన పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతా రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కమిషనరేట్‌కు చెందిన డీసీపీలు రవి, దార కవిత, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొని నూతన పోలీస్ కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఖరీఫ్ ధాన్యం సేకరణకు 'మిషన్ కే -100' ప్రారంభం

100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు.. ధాన్యం సేకరణను మరింత సమర్థవంతంగా నిర్వహించడమే లక్ష్యం

హైద్రాబాద్, 1 జూలై 2026 (జై భీమ్ న్యూస్)

ఖరీఫ్ 2026–27 సీజన్‌లో ధాన్యం సేకరణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ 'మిషన్ కే –100' పేరుతో 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం నిల్వలు, రవాణా, ఆర్థిక నిర్వహణ, కొనుగోలు కేంద్రాల ఆధునీకరణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా పౌర సరఫరాల శాఖ కమిషనర్ ఎం. స్టీఫెన్ రవీంద్ర, ఐపీఎస్ హైదరాబాద్‌లోని పౌర సరఫరాల భవన్‌లో భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) జనరల్ మేనేజర్ జీఎన్ రాజుతో ఉన్నతస్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే ధాన్యం నిల్వలు, రవాణా, గోదాముల నిర్వహణ, ఆర్థిక అంశాలకు సంబంధించిన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారంపై సమగ్రంగా చర్చించారు. పెండింగ్‌లో ఉన్న కస్టమ్ మిల్డ్ రైస్ (సీఎంఆర్) నిల్వలను వేగంగా ఎఫ్‌సీఐకి తరలించేందుకు అవసరమైన గోదాముల స్థలాన్ని తక్షణమే కేటాయించాలని కమిషనర్ కోరారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన సబ్సిడీలు, ఇతర పెండింగ్ బకాయిలను త్వరగా విడుదల చేయాలని ఎఫ్‌సీఐ అధికారులను విజ్ఞప్తి చేశారు. జూలై 1 నుంచి ప్రారంభమైన 'మిషన్ కే –100' కార్యక్రమం 100 రోజుల పాటు అమలులో ఉండనుంది. కొత్త పంట కొనుగోలు ప్రారంభానికి ముందే రాష్ట్రంలో ధాన్యం నిల్వలను ఖాళీ చేయడం, రవాణా వ్యవస్థను బలోపేతం చేయడం, ఆర్థిక ద్రవ్యతను పెంపొందించడం, కొనుగోలు కేంద్రాలను ఆధునీకరించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలుగా నిర్ణయించారు. మిషన్‌లో భాగంగా పెండింగ్ సీఎంఆర్‌ను వేగంగా మిల్లింగ్ చేసి ఎఫ్‌సీఐకి తరలించడం, వరి నిల్వలను దశలవారీగా వేలం వేసి నగదు ప్రవాహాన్ని పెంచడం, కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, సబ్సిడీలు రాబట్టడం, అధిక ధాన్యం సేకరణ జరిగే ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్లలో ఆధునిక యంత్రాలు ఏర్పాటు చేయడం, ధాన్యం రవాణాలో వెహికల్ లొకేషన్ ట్రాకింగ్ సిస్టమ్ (వి.ఎల్.టి.ఎస్) అమలు చేయడం వంటి ఐదు కీలక లక్ష్యాలను నిర్దేశించారు. అనంతరం జిల్లా మేనేజర్లు (డీఎంలు), జిల్లా పౌర సరఫరాల అధికారులు (డీసీఎస్‌వోలు) పాల్గొన్న వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కమిషనర్ ఎం. స్టీఫెన్ రవీంద్ర, మిషన్ కే–100 అమలుకు సంబంధించిన మార్గదర్శకాలను వివరించారు. ప్రతి జిల్లాలో కార్యాచరణ ప్రణాళికను కచ్చితంగా అమలు చేసి ధాన్యం సేకరణలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ 2026–27 ధాన్యం సేకరణను సకాలంలో పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను నిర్వహించడమే 'మిషన్ కే–100' ప్రధాన లక్ష్యమని పౌర సరఫరాల శాఖ అధికారులు తెలిపారు.

రేవంత్ రెడ్డికి రైతులు బుద్ధి చెప్పడం ఖాయం

బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

నిజామాబాద్,జూలై1(జై భీమ్ న్యూస్):

రైతులను అడుగడుగునా ద్రోహం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతులు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లాలోని వేల్పూర్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రైతు ఆశీర్వాద సభ అంటూ నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తిట్టడమే లక్ష్యంగా తన ప్రసంగాన్ని కొనసాగించారని ఆరోపించారు. ప్రజాధనంతో సభలు ఏర్పాటు చేసి ఆశీర్వాద సభను శాపనార్థాల సభగా మార్చారని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను మోసం చేస్తున్నాడని రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. మోసంచేసే పార్టీని ఏ విధంగా రైతులు ఆశీర్వాదిస్తారని పేర్కొన్నారు. 2018 లో కొడంగల్ లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న రేవంత్ రెడ్డి మూడు నెలల్లో ఎంపీ ఎలక్షన్లో నిలబడటం సిగ్గుచేటన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగని విమర్శించారు. కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు మూడు లక్షల పెళ్లిళ్లు అయ్యాయని గుర్తు చేశారు. లబ్దిదారులకు వడ్డీతో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు.

జర్మనీలో శాతవాహన విశ్వవిద్యాలయానికి అంతర్జాతీయ గుర్తింపు

ఓస్ట్‌ఫాలియా యూనివర్సిటీతో ఎంఓయూ కుదుర్చుకున్న శాతవాహన విశ్వవిద్యాలయం

పరిశోధనలు, విద్యార్థుల మార్పిడి, సాంకేతిక సహకారానికి కొత్త దిశ

వీసీ ఆచార్య ఉమేష్ కుమార్

కరీంనగర్, 1 జూలై 2026(జై భీమ్ న్యూస్)

శాతవాహన విశ్వవిద్యాలయం అంతర్జాతీయ విద్యా ప్రమాణాల దిశగా మరో కీలక ముందడుగు వేసింది. జర్మనీకి చెందిన ప్రముఖ ఓస్ట్‌ఫాలియా యూనివర్సిటీ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్‌తో శాతవాహన విశ్వవిద్యాలయం అధికారికంగా అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా రెండు విశ్వవిద్యాలయాల మధ్య విద్య, పరిశోధన, సాంకేతిక రంగాల్లో సహకారానికి కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయి. శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు. ఉమేష్ కుమార్ జర్మనీ పర్యటన సందర్భంగా ఈ ఒప్పందాన్ని ఖరారు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచ స్థాయి ఉన్నత విద్యా ప్రమాణాలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా విద్యార్థులు, అధ్యాపకుల పరస్పర మార్పిడి కార్యక్రమాలు, సంయుక్త పరిశోధనలు, సాంకేతిక ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా శాతవాహన విశ్వవిద్యాలయ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి విద్యా, పరిశోధన అవకాశాలను సద్వినియోగం చేసుకునే వీలు కలుగుతుందని, అధ్యాపకులకు సంయుక్త పరిశోధనలు నిర్వహించే అవకాశం విస్తరించనున్నదని ఆయన వివరించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన విధానాలను అందిపుచ్చుకునేందుకు ఈ ఒప్పందం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. శాతవాహన విశ్వవిద్యాలయ చరిత్రలో ఈ ఎంఓయూ ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని, అంతర్జాతీయ స్థాయిలో విశ్వవిద్యాలయ ప్రతిష్ఠను మరింత పెంచుతుందని ఉపకులపతి ఆశాభావం వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్న ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్‌కు రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్, ఓఎస్‌డీ టు వీసీ డా. హరికాంత్, డీన్లు, ప్రిన్సిపాల్స్, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అభినందనలు తెలియజేస్తూ, ఈ అంతర్జాతీయ భాగస్వామ్యం విశ్వవిద్యాలయ అభివృద్ధికి కొత్త ఊపునిస్తుందని పేర్కొన్నారు.

టీజీ 20 లీగ్‌పై వివాదాల మేఘం..!

అనుమతులు, పారదర్శకతపై ప్రశ్నలు

టిసీఎ లీగల్ నోటీసులు.. హెచ్.సీ.ఎ ఆధ్వర్యంలో టోర్నీ కొనసాగింపు



హైద్రాబాద్, 1 జూలై 2026(జై భీమ్ న్యూస్)

తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న టీజీ 20–2026 క్రికెట్ లీగ్ చుట్టూ వివాదాలు నెలకొన్నాయి. టోర్నీ నిర్వహణకు సంబంధించిన అధికారిక అనుమతులు, గుర్తింపు, పారదర్శకత అంశాలపై పలు వర్గాలు సందేహాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టిసీఎ) టోర్నీతో అనుబంధం కలిగిన పలువురికి లీగల్ నోటీసులు జారీ చేసినట్లు ప్రకటించింది. టోర్నీ నిర్వహణకు అవసరమైన చట్టబద్ధమైన అనుమతులు, గుర్తింపులపై స్పష్టత ఇవ్వాలని కోరింది. సంబంధిత నిబంధనలను పాటించకుండా లీగ్ నిర్వహించడం సముచితం కాదని టిసీఎ అభిప్రాయపడింది. మరోవైపు, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్.సీ.ఎ) ఆధ్వర్యంలో ఎనిమిది ఫ్రాంచైజీలతో ౨+20 లీగ్ కొనసాగుతోంది. తెలంగాణ యువ క్రికెటర్లకు తమ ప్రతిభను చాటుకునే వేదికగా ఈ టోర్నీ ఉపయోగపడుతుందని హెచ్.సీ.ఎ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, క్రీడా వర్గాలు మాత్రం ఏ క్రికెట్ లీగ్ అయినా పూర్తి పారదర్శకత, అధికారిక అనుమతులు, పరిపాలనా స్పష్టతతో నిర్వహించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నాయి. వివాదాలు కొనసాగితే ఆటగాళ్లు, అభిమానులు, స్పాన్సర్లలో సందిగ్ధత నెలకొనే అవకాశముండటంతో పాటు తెలంగాణ క్రికెట్ ప్రతిష్ఠపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని వారు చెబుతున్నారు. టీజీ 20 లీగ్‌కు సంబంధించిన వివాదాలపై సంబంధిత సంస్థలు పూర్తి స్పష్టత ఇవ్వాలని, అన్ని సందేహాలను నివృత్తి చేయాలని క్రీడాభిమానులు కోరుతున్నారు. ఈ అంశంపై అధికారిక ప్రకటనలు, తదుపరి పరిణామాలపై క్రీడా వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

రాష్ట్ర అజెండా మారాల్సిన అవసరం ఉంది

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

హైదరాబాద్,జూలై1(జై భీమ్ న్యూస్): రాష్ట్ర అజెండా మారాల్సిన అవసరం ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండానే మళ్లీ అధికారంలోకి వస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలలు కంటున్నారని ఆమె విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నిధులు లేవని చెబుతూ, మరోవైపు మూసీ ప్రాజెక్టుకు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడి 12 సంవత్సరాలు గడిచినా పేద ప్రజల జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదని కవిత అన్నారు. వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలనే సంకల్పంతోనే తెలంగాణ రక్షణ సేనను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే పేదలపై ఆర్థిక భారం లేకుండా ఉచిత విద్య, ఉచిత వైద్యాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర అజెండా మారుస్తానన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేయాలని హార్డ్ వర్క్‌నే నమ్ముకోవాలని కవిత సూచించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా సామాన్యుడి ఆయుధంగా Jai Bheem TV

భౌతిక శాస్త్ర బోధనకు కొత్త దిశగా నూతన కార్యవర్గం

ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ హన్మకొండ జిల్లా కమిటీ ప్రకటింపు

అధ్యక్షుడిగా ఎ. బిక్షపతి.. ప్రధాన కార్యదర్శిగా ఎ. నరసింహారెడ్డి ఎన్నిక

హన్మకొండ జిల్లా/అంబాల, జూలై 1 (జై భీమ్ న్యూస్)

భౌతిక శాస్త్ర విద్యా ప్రమాణాల పెంపు, ఉపాధ్యాయుల వృత్తిపరమైన నైపుణ్యాల అభివృద్ధి, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు సమిష్టిగా కృషి చేస్తామని ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ హన్మకొండ జిల్లా నూతన కార్యవర్గం ప్రకటించింది. 2026--2028 కాలపరిమితికి గాను నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గ సభ్యుల వివరాలను మంగళవారం అధికారికంగా వెల్లడించింది. విద్యా రంగంలో చోటుచేసుకుంటున్న ఆధునిక మార్పులకు అనుగుణంగా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులను సన్నద్ధం చేయడం, నూతన బోధనా విధానాలపై అవగాహన కల్పించడం, డిజిటల్ లెర్నింగ్, ప్రయోగాత్మక బోధన, శాస్త్రీయ పరిశోధనలపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం, జిల్లా వ్యాప్తంగా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులను ఒకే వేదికపై సమన్వయం చేయడం నూతన కార్యవర్గ ప్రధాన లక్ష్యాలని సంఘం ప్రతినిధులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ బోధనను మరింత నాణ్యంగా, విద్యార్థులకు ఆసక్తికరంగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎ. బిక్షపతి (జడ్పీహెచ్ఎస్ వరికోల్), ప్రధాన కార్యదర్శిగా ఎ. నరసింహారెడ్డి (జడ్పీహెచ్ఎస్ అంబాల) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పి. సదానందం (జీహెచ్ఎస్ సోమిడి), వి. మొగిలి (జడ్పీహెచ్ఎస్ వెంకటాపూర్), అసోసియేట్ ప్రెసిడెంట్‌గా శ్రీ బి. సోమయ్య (జడ్పీహెచ్ఎస్ ఆత్మకూర్) బాధ్యతలు చేపట్టనున్నారు. ముఖ్య సలహాదారులుగా దొంతుల శ్రీనివాస్ (జడ్పీహెచ్ఎస్ నడికూడ), కె. శశి కళాధర్ (జడ్పీహెచ్ఎస్ హసన్‌పర్తి జి) ఎంపికయ్యారు. సంయుక్త కార్యదర్శులుగా జి. ప్రదీప్ కుమార్ (జడ్పీహెచ్ఎస్ భీమదేవరపల్లి), శ్రీనివాస్ (జడ్పీహెచ్ఎస్ శ్రీరాములపల్లి) ఎన్నిక కాగా, కోశాధికారిగా పి. సత్యనారాయణ (జడ్పీహెచ్ఎస్ ఐనవోలు) నియమితులయ్యారు. మహిళా ప్రతినిధులుగా బి. అనిత (జడ్పీహెచ్ఎస్ పాతిపాక), పి. రేఖా దేవి (జడ్పీహెచ్ఎస్ నేరేడ్‌పల్లి) ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో సైన్స్ సెమినార్లు, శిక్షణా శిబిరాలు, వర్క్‌షాప్‌లు, ప్రయోగాత్మక బోధనపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు, విద్యార్థుల కోసం సైన్స్ ప్రదర్శనలు, క్విజ్ పోటీలు, ప్రతిభా పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అలాగే భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుల వృత్తిపరమైన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, విద్యా ప్రమాణాల పెంపునకు అవసరమైన సూచనలు అందించడం, ఉపాధ్యాయుల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం, విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించే వినూత్న కార్యక్రమాలు చేపట్టడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గ సభ్యులకు హన్మకొండ జిల్లా వ్యాప్తంగా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, విద్యావేత్తలు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. వారి నాయకత్వంలో సంఘం మరింత బలోపేతమై, ప్రభుత్వ పాఠశాలల్లో భౌతిక శాస్త్ర బోధనకు కొత్త ఊపు తీసుకురావడంతో పాటు విద్యార్థుల్లో శాస్త్రీయ చైతన్యాన్ని పెంపొందించే దిశగా కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అధ్యక్షులు
ఎ. బిక్షపతి



ప్రధాన కార్యదర్శి
ఎ. నర్సింహా రెడ్డి

సైబర్ నేరాలు, డ్రగ్స్ ఉచ్చులపై యువత అప్రమత్తంగా ఉండాలి

ఇన్‌స్పెక్టర్ ఆకునూరి మహేందర్

హసన్‌పర్తి, 1 జూలై 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)

సాంకేతికత అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా కొత్త రూపాలు దాల్చుతున్నాయని, అదే సమయంలో యువతను లక్ష్యంగా చేసుకుని మాదకద్రవ్యాల మాఫియా తమ కార్యకలాపాలను విస్తరిస్తోందని హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆకునూరి మహేందర్ తెలిపారు. విద్యార్థులు, యువత అప్రమత్తంగా ఉంటేనే ఇటువంటి నేరాలను సమర్థవంతంగా అరికట్టగలమని ఆయన పేర్కొన్నారు. హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "సైబర్ భద్రత -- డ్రగ్స్ రహిత సమాజం" అనే అంశాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇన్‌స్పెక్టర్ ఆకునూరి మహేందర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి కాలంలో ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉండటంతో సైబర్ నేరగాళ్లు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపారు. ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్, ఫేక్ పోలీస్ కాల్స్, కోర్టు అధికారుల పేర్లతో బెదిరింపులు, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయంటూ పెట్టుబడుల పేరుతో జరిగే మోసాలు, పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేసే మోసాలు, నకిలీ లోన్ యాప్‌లు, ఫిషింగ్ లింకులు, క్యూఆర్ కోడ్ స్కామ్‌లు, సోషల్ మీడియా హ్యాకింగ్ వంటి అనేక రకాల సైబర్ నేరాలపై విద్యార్థులకు వివరించారు. వాట్సాప్, టెలిగ్రామ్, ఈ-మెయిల్ లేదా ఇతర సోషల్ మీడియా వేదికల ద్వారా వచ్చే అనుమానాస్పద లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయరాదని సూచించారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, ప్రభుత్వ శాఖలు ఫోన్ ద్వారా ఎప్పుడూ ఓటీపీ, యూపీఐ పిన్, ఏటీఎం పిన్, సీవీవీ నంబర్ లేదా పాస్‌వర్డ్‌లు అడగవని, అలాంటి వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని స్పష్టం చేశారు. సోషల్ మీడియా వినియోగంలోనూ వ్యక్తిగత సమాచారం, ఫోటోలు, లొకేషన్ వంటి వివరాలను బహిరంగంగా పంచుకోవద్దని, తెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు, వీడియో కాల్స్, సందేశాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసానికి గురై ఆర్థికంగా నష్టపోయిన వారు ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా అధికారిక సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. మోసం జరిగిన మొదటి గంటను లి"గోల్డెన్ అవర్"లిగా పరిగణిస్తారని, ఈ సమయంలో స్పందిస్తే పోగొట్టుకున్న డబ్బును తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వివరించారు. డ్రగ్స్ దుష్పరిణామాలపై మాట్లాడుతూ గంజాయి, మత్తు మాత్రలు, ఇతర నిషేధిత మాదకద్రవ్యాల బారిన పడుతున్న యువత తమ భవిష్యత్తును తామే నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ వ్యసనం ఆరోగ్యం, కుటుంబ జీవితం, విద్య, ఉద్యోగ అవకాశాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని, చివరికి నేరాలకు దారి తీసే ప్రమాదం కూడా ఉంటుందని హెచ్చరించారు. విద్యార్థులు ఎలాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రమశిక్షణతో చదువుపై దృష్టి పెట్టాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా పిల్లల ప్రవర్తనపై నిరంతరం పర్యవేక్షణ వహించాలని సూచించారు. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల విక్రయాలు, రవాణా, వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే 1908 టోల్‌ఫ్రీ నంబర్‌కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచడంతో పాటు చట్టపరమైన చర్యలు వేగంగా తీసుకుంటామని స్పష్టం చేశారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ వంటి సామాజిక సమస్యలను అరికట్టడంలో పోలీసులు మాత్రమే కాకుండా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఇన్‌స్పెక్టర్ ఆకునూరి మహేందర్ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, సమాజంలోని ఇతరులకు కూడా అవగాహన కల్పిస్తేనే సురక్షితమైన డిజిటల్ సమాజం, డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, హసన్‌పర్తి పోలీస్ సిబ్బంది, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని సైబర్ భద్రత, డ్రగ్స్ నిర్మూలనపై పోలీసుల సూచనలను ఆసక్తిగా విన్నారు.

గుర్తింపు లేని 'హ్యాపీ హ్యాపీ' ప్లే స్కూల్‌కు సీల్

తల్లిదండ్రులు గుర్తింపు ఉన్న పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలి: ఎంఈవో బి. మనోజ్ కుమార్

కాజీపేట, 1 జూలై 2026 (జై భీమ్ న్యూస్)

ప్రభుత్వ గుర్తింపు లేకుండా నిర్వహిస్తున్న హ్యాపీ హ్యాపీ ప్లే స్కూల్‌ను కాజీపేట మండల విద్యాశాఖ అధికారులు బుధవారం మూసివేశారు. ప్రభుత్వ అనుమతి లేకుండా విద్యాసంస్థను నిర్వహించడం చట్టవిరుద్ధమని పేర్కొంటూ, ఇకపై ఆ పాఠశాలలో ఎలాంటి విద్యా కార్యక్రమాలు నిర్వహించరాదని యాజమాన్యానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కాజీపేట మండల విద్యాశాఖాధికారి బి. మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో కాజీపేట దర్గా ప్రాంతంలోని హ్యాపీ హ్యాపీ ప్లే స్కూల్‌ను తనిఖీ చేసిన అధికారులు, ఆ పాఠశాలకు ప్రభుత్వ గుర్తింపు లేదని నిర్ధారించారు. దీంతో వెంటనే పాఠశాల నిర్వహణను నిలిపివేయాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంఈవో బి. మనోజ్ కుమార్ మాట్లాడుతూ, తల్లిదండ్రులు తమ పిల్లలను ఏ పాఠశాలలో చేర్పించే ముందు ఆ పాఠశాలకు ప్రభుత్వం నుంచి గుర్తింపు ఉందో లేదో తప్పనిసరిగా తెలుసుకోవాలని సూచించారు. గుర్తింపు లేని పాఠశాలల్లో చదివించడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశముందని హెచ్చరించారు. ప్రస్తుతం హ్యాపీ హ్యాపీ ప్లే స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులందరినీ సమీపంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, కాజీపేట జాగీర్‌లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ముఖ్యంగా పై తరగతుల్లో ప్రవేశాల సమయంలో అవసరమయ్యే పెన్ (పిఈఎన్) నంబర్ వంటి విద్యా రికార్డులు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. మండలంలో ప్రభుత్వ అనుమతి లేకుండా నడుస్తున్న పాఠశాలలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, నిబంధనలు ఉల్లంఘించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల విద్యాశాఖాధికారి హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సీఆర్‌పీలు ప్రవీణ్ కుమార్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న హన్మకొండ డీఈఓ దిష్టిబొమ్మ దహనం

డీఈఓను వెంటనే సస్పెండ్ చేయాలని ఎంఎస్ఎఫ్, ఏబీఎస్ఎఫ్, ఎస్ఎస్‌యూ విద్యార్థి సంఘాల డిమాండ్

హన్మకొండ, 1 జూలై 2026(జై భీమ్ న్యూస్)

జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ వాటిపై చర్యలు తీసుకోవడంలో హన్మకొండ జిల్లా విద్యాశాఖ అధికారులు విఫలమయ్యారని ఆరోపిస్తూ ఎంఎస్ఎఫ్, ఏబీఎస్ఎఫ్, ఎస్ఎస్‌యూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం హన్మకొండ చౌరస్తాలో జిల్లా డీఈఓ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మంద నరేష్, బొచ్చు తిరుపతి, ఎల్తూరి సాయి మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి నిబంధనలకు విరుద్ధంగా అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. ట్యూషన్ ఫీజులతో పాటు పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫారాలు, టైలు, బెల్టులు తదితర వస్తువులను తప్పనిసరిగా కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తూ తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నారని విమర్శించారు. అనేక ప్రైవేట్ విద్యాసంస్థలు కనీస మౌలిక సదుపాయాలు లేకుండా, అవసరమైన అనుమతులు లేకుండానే పాఠశాలలను నిర్వహిస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ప్రైవేట్ విద్యాసంస్థల అక్రమాలపై ఫిర్యాదులు వచ్చినా జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించకపోవడం వల్ల యాజమాన్యాలు మరింత విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. అదే సమయంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించడంలో కూడా విద్యాశాఖ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన అధికారులు ప్రైవేట్ విద్యాసంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం చేశారు. హన్మకొండ జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని డీఈఓ వ్యవహారశైలిపై సమగ్ర విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో శివ, కళ్యాణ్, వెంకటేష్, రాజ్‌కుమార్, కిరణ్ తదితర విద్యార్థి సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి జూలై 10న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్

కేజీ నుంచి పీజీ వరకు బంద్ విజయవంతం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు

హైద్రాబాద్, 1 జూలై 2026 (జై భీమ్ న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూలై 10న రాష్ట్రవ్యాప్తంగా కేజీ నుంచి పీజీ వరకు అన్ని విద్యాసంస్థల బంద్ నిర్వహించనున్నట్లు వామపక్ష విద్యార్థి సంఘాలు ప్రకటించాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు బంద్‌కు మద్దతు ఇచ్చి విజయవంతం చేయాలని సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని మఖ్దూం భవన్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఏఐడీఎస్ఓ, ఏఐఎఫ్‌డీఎస్, ఏఐపీఎస్‌యూ తదితర వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర నాయకులు ఈ మేరకు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది భారీగా ఖాళీగా ఉన్నాయని, మౌలిక వసతుల కొరతతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. హాస్టళ్లలో నాణ్యమైన భోజనం, తాగునీరు, వైద్య సదుపాయాలు లేకపోవడం, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో పేద విద్యార్థుల చదువులు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చాయని, ప్రభుత్వం ఫీజు నియంత్రణ చట్టాన్ని సమర్థంగా అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. మహిళా విద్యార్థుల భద్రత కోసం ప్రతి విద్యాసంస్థలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ (ఐసీసీ) ఏర్పాటు చేయాలని, విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే ఖాళీగా ఉన్న అధ్యాపక, అధ్యాపకేతర పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అన్ని విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని, ప్రభుత్వ హాస్టళ్లను మెరుగుపరచాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ-2020) అమలును నిలిపివేసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించడం ప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని, అయితే ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించిన నాయకులు, సమస్యల పరిష్కారం కోసం జూలై 10న నిర్వహించే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని తెలంగాణ సమాజానికి విజ్ఞప్తి చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే మరింత ఉధృతమైన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. సమావేశం అనంతరం జూలై 10 రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్. రజనీకాంత్, టి. నాగరాజు, కె. మణికంఠ రెడ్డి, పుట్టా లక్ష్మణ్, పొడపంగి నాగరాజు, ఎస్. అనిల్, పల్లె మురళి, గడ్డం నాగార్జున, నీతీష్, మన్నె కుమార్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్, కె. అశోక్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు జె. రమేష్‌తో పాటు పలువురు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

హనుమకొండలో విద్యా కార్యక్రమాలపై రాష్ట్ర స్థాయి సమీక్ష

జిల్లా విద్యాశాఖ అధికారులకు దిశానిర్దేశం చేసిన రాష్ట్ర పరిశీలకురాలు విజయలక్ష్మి

హన్మకొండ, 1 జూలై 2026(జై భీమ్ న్యూస్)

హనుమకొండ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న విద్యా కార్యక్రమాలపై రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశం బుధవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జరిగింది. రాష్ట్ర పరిశీలకురాలు, ఎస్ఐఈటీ, బాలభవన్ డైరెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని సందర్శించి విద్యాశాఖ పనితీరును సమీక్షించారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.వి. గిరిరాజు గౌడ్, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, అర్బన్ మండలాల మండల విద్యాశాఖ అధికారులతో సమావేశమైన ఆమె, ప్రభుత్వ విద్యా కార్యక్రమాల అమలు తీరుపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం కింద విద్యార్థుల నమోదు, ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో అడ్మిషన్లు, పాఠ్యపుస్తకాల పంపిణీ, యూడైస్ (యూడిఐఎస్ఈ)లో విద్యార్థుల నమోదు, అల్పాహార పథకం, మధ్యాహ్న భోజన పథకం అమలు, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్వహణ, మూతపడిన పాఠశాలలను తిరిగి ప్రారంభించడం, పాఠశాలల తనిఖీలు, ఉపాధ్యాయుల సర్దుబాటు వంటి అంశాలపై హనుమకొండ, వరంగల్ జిల్లాల అధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. విద్యా కార్యక్రమాల అమలులో నిర్దేశించిన లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని, విద్యార్థుల నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి విద్యార్థికి చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర పరిశీలకురాలు సూచించారు. రానున్న నాలుగు రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో హనుమకొండ జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.వి. గిరిరాజు గౌడ్, సూపరింటెండెంట్లు శైలజ, ఫక్రుద్దీన్, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. విద్యా కార్యక్రమాల అమలులో సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాలను విజయవంతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న వరంగల్ నూతన పోలీస్ కమిషనర్ శ్వేత, ఐపీఎస్

పూర్ణకుంభ స్వాగతం.. ప్రత్యేక పూజలు.. మహాదాశీర్వచనం.. శేష వస్త్రాలు, తీర్థప్రసాదాల అందజేత

ప్రజల శాంతి, భద్రత, సంక్షేమం కోసం అమ్మవారి ఆశీస్సులు కోరిన పోలీస్ కమిషనర్

వరంగల్, 1 జూలై 2026 (జై భీమ్ న్యూస్)

వరంగల్ పోలీస్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శ్వేత, ఐపీఎస్ బుధవారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం అమ్మవారి ఆశీస్సులు పొందేందుకు ఆలయానికి విచ్చేసిన ఆమెకు ఆలయ అధికారులు, వేద పండితులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన ద్వారం వద్ద అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య కమిషనర్‌కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ గర్భగుడిలోకి వెళ్లిన కమిషనర్ శ్వేత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు మరింత బలోపేతం కావాలని, ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, పోలీస్ శాఖకు సేవలందించే ప్రతి ఒక్కరికీ అమ్మవారి అనుగ్రహం కలగాలని ప్రార్థించినట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. పూజలు అనంతరం ఆలయ వేద పండితులు కమిషనర్‌కు మహాదాశీర్వచనం నిర్వహించి వేదాశీర్వాదాలు అందించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అమ్మవారి శేష వస్త్రాలు బహుకరించి, పవిత్ర తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చరిత్ర, భద్రకాళి అమ్మవారి మహిమ, ఆలయ ఆధ్యాత్మిక విశిష్టతను అర్చకులు కమిషనర్‌కు వివరించారు. దర్శనానికి వచ్చిన భక్తులు కూడా నూతన పోలీస్ కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలియజేయగా, ఆలయ పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లను పోలీసులు పటిష్టంగా నిర్వహించారు. కమిషనర్ ఆలయ అధికారులతో కొద్దిసేపు మాట్లాడి ఆలయ నిర్వహణ, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట ఏసీపీ సత్యనారాయణ, ట్రాఫిక్ సీఐ సుజాతతో పాటు పలువురు పోలీసు అధికారులు, ఆలయ ఈవో, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. కొత్త బాధ్యతలు చేపట్టిన అనంతరం భద్రకాళి అమ్మవారిని దర్శించుకోవడం విశేషంగా నిలిచింది.

డీఎంహెచ్ఓ వ్యవహారంపై ఎమ్మెల్యే నాయిని జోక్యం

ఉద్యోగుల వినతిపై ఆరోగ్య మంత్రితో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే.. విచారణకు ఆదేశాలు

హన్మకొండ, 1 జూలై 2026 (జై భీమ్ న్యూస్)

హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో నెలకొన్న పరిస్థితులు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. జిల్లా డీఎంహెచ్ఓ వ్యవహార శైలిపై ఆరోగ్యశాఖ ఉద్యోగులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిను కలిసి తమ సమస్యలను వివరించారు. ఉద్యోగుల వినతిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో ఫోన్‌లో మాట్లాడి, హనుమకొండ జిల్లా డీఎంహెచ్ఓ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. బుధవారం బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీఎన్‌జీఓస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ నాయకత్వంలో జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. డీఎంహెచ్ఓ వ్యవహార శైలి కారణంగా వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్యలు పరిష్కారం కాలేదని వారు ఎమ్మెల్యేకు వివరించారు. శాఖలో నెలకొన్న పరిస్థితుల వల్ల ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని తెలిపారు. ఉద్యోగుల విన్నపాన్ని శ్రద్ధగా ఆలకించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వెంటనే ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహతో ఫోన్‌లో మాట్లాడి ఉద్యోగులు వ్యక్తం చేసిన అభ్యంతరాలు, సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, నిష్పక్షపాత విచారణ నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి సంబంధిత అధికారులకు విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలని, అవసరమైతే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులు ప్రశాంతమైన, పరస్పర గౌరవం కలిగిన వాతావరణంలో విధులు నిర్వహించే పరిస్థితులు ఉండాలని అన్నారు. ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధిగా ఎల్లప్పుడూ అండగా ఉంటానని, అవసరమైతే ప్రభుత్వ దృష్టికి ప్రతి అంశాన్ని తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బస్వారాజు సారయ్య పాల్గొన్నారు. అలాగే టీఎన్‌జీఓస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, టీజీఓ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్ మోహన్ రావు, తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం (టీజీజిడిఏ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కృష్ణా కృష్ణారావు, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ రాజిరెడ్డి, ఏఓ కోలా రాజేష్, కె. యాద నాయక్, బి. నెహ్రూచంద్, జె. సుధాకర్, మాధవరెడ్డి, డాక్టర్ జ్ఞానేశ్వర్, డాక్టర్ ప్రదీప్ రెడ్డి, డాక్టర్ స్వాతి, రాజ్‌కుమార్, కిషన్ నాయక్, డాక్టర్ మహేందర్, డాక్టర్ రాంభార్గవ్, సునీత, సరోజా, మసూదన్ రెడ్డి, బాబు, శ్రీనివాస్, దేవ్‌సింగ్, సులోచన, సుకన్యతో పాటు టీఎన్‌జీఓ, టీజీఓ, తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం (టీజీజిడిఏ), సీఐటీయూ, ఐ.ఎన్.టి.యూ.సీ, తెలంగాణ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్, తెలంగాణ హెల్త్ అసిస్టెంట్ల యూనియన్, తెలంగాణ పారామెడికల్ అసోసియేషన్, తెలంగాణ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం, ఆరోగ్యశాఖ ఎస్సీ, ఎస్టీ సంఘాలు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా డా. సోమశేఖర్‌కు ఘన సన్మానం

వైద్యుల సేవలు సమాజానికి అమూల్యం.. వారి త్యాగం, అంకితభావం స్ఫూర్తిదాయకం: 66వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్

వరంగల్, 1 జూలై 2026 (జై భీమ్ న్యూస్)

జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖ వైద్యులు డా. సోమశేఖర్‌ను 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. వైద్య రంగంలో ఆయన అందిస్తున్న సేవలను కొనియాడుతూ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యుల సేవలను గుర్తు చేసుకుంటూ సమాజ ఆరోగ్య పరిరక్షణలో వారి పాత్ర అత్యంత కీలకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనపర్తి కిరణ్ మాట్లాడుతూ, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి పునర్జన్మనిచ్చే దైవస్వరూపులు వైద్యులని అన్నారు. తమ వ్యక్తిగత జీవితాలను పక్కనబెట్టి పగలు, రాత్రి అనే తేడా లేకుండా ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం సేవలందిస్తున్న వైద్యులు సమాజానికి నిజమైన ఆదర్శమూర్తులని పేర్కొన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం వైద్యుల త్యాగనిరతి, సేవా భావం, కరుణ, మానవీయ విలువలను గుర్తు చేసుకునే రోజు అని ఆయన అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆశను, ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ జీవితాలను కాపాడే గొప్ప బాధ్యతను వైద్యులు నిర్వర్తిస్తున్నారని చెప్పారు. అనేక ఒత్తిళ్లు, సవాళ్లు, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొంటూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో వారు చేస్తున్న సేవలు ఎనలేనివని కొనియాడారు. వైద్య వృత్తి కేవలం ఉపాధి మాత్రమే కాకుండా మానవ సేవకు ప్రతీక అని కనపర్తి కిరణ్ పేర్కొన్నారు. రోగుల బాధను తమ బాధగా భావించి సేవలందించే వైద్యుల అంకితభావం సమాజానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు. ముఖ్యంగా కరోనా మహమ్మారి వంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు చేసిన త్యాగాలను దేశం ఎన్నటికీ మరువలేదని గుర్తు చేశారు. ఈ సందర్భంగా డా. సోమశేఖర్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణే తమ ప్రధాన బాధ్యత అని, ప్రజల విశ్వాసానికి అనుగుణంగా మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. తన సేవలను గుర్తించి సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. సోమశేఖర్‌కు జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన మరిన్ని సంవత్సరాలు ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, 66వ డివిజన్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని వైద్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సేవలను అభినందించారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమం ఆప్యాయ వాతావరణంలో జరిగింది.

యాదగిరిగుట్ట దేవస్థానం ట్రస్టు బోర్డు ఏర్పాటు

చైర్మన్‌గా ఎం. సత్యనారాయణ రెడ్డి నియామకం

18 మంది సభ్యులతో బోర్డు ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు

హైద్రాబాద్, 1 జూలై 2026(జై భీమ్ న్యూస్)

యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం (యాదగిరిగుట్ట దేవస్థానం) పాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ట్రస్టు బోర్డును ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రెవెన్యూ (ఎండోమెంట్స్-1) శాఖ జి.ఓ.ఆర్.టి. నెం.392, తేదీ 30-06-2026 ద్వారా తెలంగాణ చారిటబుల్ అండ్ హిందూ రిలిజియస్ ఇన్‌స్టిట్యూషన్స్ అండ్ ఎండోమెంట్స్ (సవరణ) చట్టం--2025లోని సెక్షన్-96(1) ప్రకారం ఈ బోర్డును ఏర్పాటు చేసింది. ప్రభుత్వం ఎం. సత్యనారాయణ రెడ్డిని ట్రస్టు బోర్డు చైర్మన్‌గా నియమించింది. సభ్యులుగా ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి, కొణిదెల సురేఖ, చిలప్పగారి విజయరాజం, తూళ్ల విజయేందర్, పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, గుండు మల్లయ్య, స్వాతి కంఠమనేని, ఎం. రాఘవేంద్రరావు, డా. లక్ష్మీనారాయణ నాయక్ నియమితులయ్యారు. అదనంగా ఫౌండర్ ట్రస్టీ కూడా బోర్డు సభ్యుడిగా కొనసాగనున్నారు. అలాగే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవెన్యూ (ఎండోమెంట్స్) శాఖ ముఖ్య కార్యదర్శి, ఎండోమెంట్స్ కమిషనర్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్, యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ (వైటిడిఎ) వైస్ చైర్మన్, యాదగిరిగుట్ట దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, స్థానాచార్యులు లేదా సీనియర్ ప్రధాన అర్చకులు ఎక్స్-ఆఫిషియో సభ్యులుగా బోర్డులో కొనసాగుతారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, ఎక్స్-ఆఫిషియో సభ్యులు మరియు ఫౌండర్ ట్రస్టీ మినహా మిగిలిన నియమిత సభ్యుల పదవీకాలం రెండు సంవత్సరాలు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు (ఏది ముందుగా వస్తే అది) అమల్లో ఉంటుంది. ట్రస్టు బోర్డు చైర్మన్, సభ్యులకు ప్రమాణ స్వీకారం చేయించి, గోప్యతా ప్రమాణం నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్ పేరుతో ఉత్తర్వులు వెలువడ్డాయి.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా సామాన్యుడి ఆయుధంగా Jai Bheem TV

అజయ్ - ప్రియాంక కు వివాహ శుభాకాంక్షలు తెలిపిన, తాళ్లపెల్లీ సురేష్, జై భీమ్ టీవీ తెలంగాణ క్రైమ్ స్టాఫ్ రిపోర్టర్,ఉ యుగేందర్ గౌడ్

జమ్మికుంట, జూలై 1 (జై భీమ్ న్యూస్)

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం బేతిగల్ (ఎస్సీ కాలనీ)లో బుధవారం అజయ్ -- ప్రియాంకల వివాహ మహోత్సవం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. ఈ శుభకార్యానికి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ పెద్దలు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ప్రముఖులు తాళ్లపల్లి సురేష్, యుగేందర్ గౌడ్, నూతన దంపతులను కలిసి హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలిపారు. అజయ్ -- ప్రియాంకల దాంపత్య జీవితం ప్రేమ, అనురాగం, పరస్పర అవగాహన, విశ్వాసంతో చిరకాలం ఆనందంగా కొనసాగాలని ఆకాంక్షించారు. అలాగే, వారి జీవితంలో ఎల్లప్పుడూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సిరిసంపదలు వెల్లివిరియాలని, కుటుంబ సభ్యులకు మంచి పేరు తీసుకువచ్చే ఆదర్శ దంపతులుగా ఎదగాలని ఆశీర్వదించారు. వివాహ వేడుకలో పాల్గొన్న అతిథులు నూతన వధూవరులతో ఆత్మీయంగా ముచ్చటించి, జ్ఞాపికలు అందజేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యులు విచ్చేసిన అతిథులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

గుడిలో దేవుడు... ఆస్పత్రిలో వైద్యుడు..!

ప్రాణాలను పణంగా పెట్టి ప్రాణాలు కాపాడే సేవామూర్తులకు డాక్టర్స్ డే సందర్భంగా జాతి ఘన నివాళి

అనిల్ కాంధారి

స్టేట్ క్రైమ్ బ్యూరో ప్రతినిధి జై భీమ్ టీవీ అండ్ న్యూస్ పేపర్

హైద్రాబాద్, 1 జూలై 2026 (జై భీమ్ న్యూస్)

ప్రతి మనిషి జీవితంలో తల్లిదండ్రుల తర్వాత ప్రాణాలను కాపాడే వ్యక్తి వైద్యుడేనని, వైద్య వృత్తి కేవలం ఉపాధి కాదు, మానవత్వానికి ప్రతిరూపమైన మహోన్నత సేవ అని పలువురు అభిప్రాయపడ్డారు. జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా దేశవ్యాప్తంగా వైద్యులకు ప్రజలు, సామాజికవేత్తలు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు ఘనంగా నివాళులు అర్పించారు. వ్యాధి బారిన పడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ఆశాకిరణంగా నిలిచి, తమ విజ్ఞానం, అనుభవం, అంకితభావంతో మరణం అంచుల నుంచి జీవితంలోకి తీసుకువచ్చే వారు వైద్యులేనని కొనియాడారు. గుడిలో దేవుడిని దర్శించుకున్నట్లు, ఆస్పత్రిలో తెల్ల కోటు ధరించి సేవలందించే వైద్యులు ప్రత్యక్ష దైవాలుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. పగలు--రాత్రి తేడా లేకుండా, కుటుంబాన్ని, వ్యక్తిగత జీవితాన్ని పక్కనబెట్టి, ప్రతి క్షణం రోగుల ప్రాణాలను కాపాడేందుకు శ్రమించే వైద్యుల సేవలు ఎనలేనివని అన్నారు. కరోనా మహమ్మారి వంటి అత్యంత క్లిష్ట సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా లక్షలాది మంది రోగులకు సేవలందించి అనేక ప్రాణాలను కాపాడిన వైద్యుల త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని గుర్తు చేశారు. వైద్య వృత్తిలో కొందరి తప్పిదాలను ఆధారంగా చేసుకుని మొత్తం వైద్య సమాజాన్ని విమర్శించడం సరికాదని, అధిక శాతం మంది వైద్యులు సేవాభావంతోనే ప్రజలకు వైద్యం అందిస్తున్నారని పేర్కొన్నారు. ఒక మనిషి ప్రాణాన్ని కాపాడిన వైద్యుడి సేవకు ఎంతటి ధనం ఇచ్చినా అది సరితూగదని, ప్రాణదాతలైన వైద్యుల పట్ల ప్రతి ఒక్కరూ గౌరవం, కృతజ్ఞత కలిగి ఉండాలని సూచించారు. దేవుడికి గుడిలో వెలిగించే దీపం ఎంత పవిత్రమో, వైద్యుడికి తాను కాపాడిన ప్రతి గుండె చప్పుడు అంతకంటే గొప్పదని, ప్రతి రోగి చిరునవ్వే వైద్యుడికి నిజమైన పురస్కారమని పలువురు అభిప్రాయపడ్డారు. మానవత్వాన్ని సజీవంగా నిలబెడుతూ సమాజ ఆరోగ్యాన్ని కాపాడుతున్న ప్రతి వైద్యుడు నిజమైన సేవామూర్తి అని కొనియాడారు. ఈ సందర్భంగా జై భీమ్ టీవీ అండ్ న్యూస్ పేపర్ స్టేట్ క్రైమ్ బ్యూరో ప్రతినిధి అనిల్ కాందారి మాట్లాడుతూ, "ప్రాణాలను కాపాడే ప్రతి వైద్యుడు నిజమైన ఆరాధ్యుడు. మానవ సేవే మాధవ సేవ అనే మహోన్నత భావనను ఆచరణలో చూపిస్తున్న వైద్యుల సేవలు సమాజానికి చిరస్మరణీయం. ప్రతి డాక్టర్‌కు జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా హృదయపూర్వక అభినందనలు, శతకోటి వందనాలు, నమస్సుమాంజలి" అని పేర్కొన్నారు.

ప్రతి మండలంలో జనరిక్ పశు ఔషధ కేంద్రం ఏర్పాటు చేయాలి

పశుపోషక రైతులకు నాణ్యమైన మందులు తక్కువ ధరలకు అందుబాటులోకి తీసుకురావాలి: జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

హన్మకొండ, 1 జూలై 2026(జై బీమ్ న్యూస్)

జిల్లాలో పశుపోషక రైతులకు నాణ్యమైన పశు ఔషధాలను సరసమైన ధరలకు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రతి మండలంలో ఒకటి, జిల్లా కేంద్రంలో మరో జనరిక్ పశు ఔషధ విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జనరిక్ పశు ఔషధ విక్రయ కేంద్రాల ఏర్పాటుపై వ్యవసాయ, సహకార, డీఆర్‌డీఏ, పశు సంవర్ధక శాఖల అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయానికి అనుబంధ రంగమైన పశుపోషణ గ్రామీణ కుటుంబాలకు అదనపు ఆదాయ వనరుగా మారుతోందని, అలాంటి పరిస్థితుల్లో పశువుల ఆరోగ్య సంరక్షణకు నాణ్యమైన వైద్య సేవలు, ప్రమాణాలకు అనుగుణమైన ఔషధాలు తక్కువ ధరలకు అందుబాటులో ఉండటం అత్యంత అవసరమని తెలిపారు. మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయించే మందులకు ప్రత్యామ్నాయంగా నాణ్యతలో రాజీ లేకుండా జనరిక్ పశు ఔషధాలను రైతులకు అందించడం ద్వారా వారి ఆర్థిక భారం గణనీయంగా తగ్గుతుందని పేర్కొన్నారు. ప్రతి మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పిఎసీఎస్), డీఆర్‌డీఏ, వ్యవసాయ శాఖల సమన్వయంతో జనరిక్ పశు ఔషధ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలో ఐనవోలు మహిళా రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్.పి.ఓ) ఆధ్వర్యంలో ప్రత్యేక జనరిక్ పశు ఔషధ విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కేంద్రాల ద్వారా పశువులకు అవసరమైన నాణ్యమైన మందులు, వ్యాక్సిన్లు, ఖనిజ మిశ్రమాలు, పోషకాహార ఉత్పత్తులు, పశు ఆరోగ్య సంరక్షణకు అవసరమైన ఇతర సామగ్రిని సరసమైన ధరలకు రైతులకు అందుబాటులో ఉంచేలా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే ఔషధాల సరఫరా వ్యవస్థ, నిల్వలు, నాణ్యత ప్రమాణాలు, నిర్వహణ, రైతులకు అవగాహన కార్యక్రమాలు వంటి అంశాల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో జనరిక్ పశు ఔషధ కేంద్రాల ఏర్పాటుతో పశుపోషక రైతులకు నాణ్యమైన సేవలు మరింత చేరువవుతాయని, పశువుల ఆరోగ్య పరిరక్షణ మెరుగుపడటంతో పాటు పాల ఉత్పత్తి పెరిగి పాడి పరిశ్రమ అభివృద్ధికి ఇది దోహదపడుతుందని కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డీఆర్‌డీఓ శ్రీను, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రాధాకిషన్‌తో పాటు వ్యవసాయ, సహకార, డీఆర్‌డీఏ, పశుసంవర్ధక శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

జాతీయ వైద్యుల దినోత్సవం

డాక్టర్ బి.సి. రాయ్ సేవలు చిరస్మరణీయం

హైద్రాబాద్, 1 జూలై 2026(జై భీమ్ న్యూస్)

భారత వైద్య రంగ అభివృద్ధికి విశేష సేవలందించిన ప్రముఖ వైద్యుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, విద్యావేత్త, సామాజిక సంస్కర్త, మాజీ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ (డాక్టర్ బి.సి. రాయ్) సేవలను జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్య నిపుణులు స్మరించుకున్నారు. డా. గన్నంరాజు దుర్గాప్రసాద్ రావు, డా. సిహెచ్. శార్వాణి విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జూలై 1న నిర్వహించే జాతీయ వైద్యుల దినోత్సవం డాక్టర్ బి.సి. రాయ్ జన్మదినం, వర్ధంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్యుల సేవలను గౌరవించడం, సమాజానికి వారు అందిస్తున్న అమూల్యమైన సేవలను గుర్తించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. వైద్య విద్య కోసం ఇంగ్లాండ్ వెళ్లిన డాక్టర్ బి.సి. రాయ్ ప్రతిష్ఠాత్మకమైన ఎం.ఆర్.సీ.పి, ఎఫ్.ఆర్.సీ.ఎస్ అర్హతలను స్వల్ప వ్యవధిలోనే సాధించి భారతీయ వైద్యులకు ఆదర్శంగా నిలిచారని వివరించారు. వైద్య వృత్తిలో నైతిక విలువలు, క్రమశిక్షణ, సేవాభావానికి ఆయన ప్రతీకగా నిలిచారని తెలిపారు. రాజకీయాల్లో ఉన్నత స్థానాలకు చేరుకున్నప్పటికీ వైద్య సేవలను విస్మరించకుండా ప్రతిరోజూ పేదలకు ఉచిత వైద్యం అందించేందుకు సమయం కేటాయించేవారని పేర్కొన్నారు. తన చివరి రోజున కూడా ముఖ్యమంత్రి హోదాలో విధులు నిర్వహిస్తూనే ఉదయం రోగులను పరీక్షించి అనంతరం కార్యాలయంలోనే తుది శ్వాస విడిచిన మహనీయుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. డాక్టర్ బి.సి. రాయ్ కోల్‌కతాలో అనేక వైద్య సంస్థల స్థాపనకు కృషి చేయడంతో పాటు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ), మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసిఐ) ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. పశ్చిమ బెంగాల్ అభివృద్ధికి ఆయన అందించిన సేవల కారణంగా "ఆధునిక పశ్చిమ బెంగాల్ నిర్మాత"గా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం భారతరత్న పురస్కారంతో సత్కరించగా, ఆయన స్మారకార్థం 1976 నుంచి బి.సి. రాయ్ జాతీయ పురస్కారాలను ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యుల త్యాగం, సేవా దృక్పథాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల పాత్ర అమూల్యమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

భీమ్‌గల్ విద్యుత్ శాఖ ఎడిగా రాజేందర్ రెడ్డి

నిజామాబాద్,జూలై1(జై భీమ్ న్యూస్): నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ మండల విద్యుత్ శాఖ నూతన అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ (ఏడీ)గా రాజేందర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇన్‌చార్జి ఏడీ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ పరిపాలన కొనసాగుతుండగా, ప్రభుత్వం ఇటీవల రాజేందర్ రెడ్డిని శాశ్వత ఏడీగా నియమించింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం విద్యుత్ శాఖ టౌన్ ఏఈ సత్యప్రసాద్, శాఖ అధికారులు, సిబ్బంది, లైన్‌మెన్లు రాజేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఏడీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ టౌన్ ఏఈ సత్యప్రసాద్, శాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది, మండలంలోని వివిధ గ్రామాల లైన్‌మెన్లు తదితరులు పాల్గొన్నారు.

పోయిన మొబైల్ ఫోన్లు బాధితులకు అప్పగించిన కాజీపేట్ పోలీసులు

కాజీపేట్, 1 జూలై 2026 (జై భీమ్ న్యూస్)

పోయిన లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను గుర్తించి యజమానులకు తిరిగి అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ సమర్థవంతంగా పనిచేస్తోంది. ఈ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసిన మూడు మొబైల్ ఫోన్లను కాజీపేట్ పోలీసులు సంబంధిత బాధితులకు బుధవారం తిరిగి అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకుంటే ఫోన్‌ను బ్లాక్ చేయడం, ట్రేస్ చేయడం, స్వాధీనం చేసుకుని యజమానికి తిరిగి అందించే అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసిన కార్యక్రమంలో కాజీపేట్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుళ్లు రాజు, నాగరాజు పాల్గొన్నారు. పోయిన మొబైల్ ఫోన్లను తిరిగి స్వాధీనం చేసి అందించిన పోలీసు సిబ్బందికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. మొబైల్ ఫోన్ పోయిన ప్రతి ఒక్కరూ సీఈఐఆర్ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పోలీసులు ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రైతులను బెదిరించి డబ్బులు వసూలు

ఫిర్యాదుతో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అరెస్ట్

ఆదిలాబాద్,జూలై1(జై భీమ్ న్యూస్):

జిల్లాలోని తలమడుగు మండలం కజ్జర్ల గ్రామానికి చెందిన రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కృష్ణ నాయక్ పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తలమడుగు ఎస్‌హెచ్ఓ డి. రాధిక తెలిపారు. ఆమె తెలిపినవివరాల ప్రకారం కజ్జర్ల-దేవాపూర్ గ్రామాల మధ్య రహదారి ఇరువైపులా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవెన్యూ ప్లాంటేషన్‌కు రైతులు తమ పొలాల్లోని పంట అవశేషాలను తగులబెట్టిన సమయంలో ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి కొంత నష్టం వాటిల్లిందని వివరించారు. దీనిని ఆసరాగా చేసుకున్న నిందితుడు కృష్ణ నాయక్, రైతులను బెదిరిస్తూ మొక్కలకు జరిగిన నష్టానికి పరిహారంగా రూ.1,50,000 ఇవ్వాలని రైతులను డిమాండ్ చేశాడు. డబ్బులు ఇవ్వకపోతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తానని బెదిరించాడని పేర్కొన్నారు. బెదిరింపులకు భయపడి చింతలపెల్లి జైభరత్ రెడ్డి రూ.25 వేలు, యెల్మ రఘువరన్ రెడ్డి రూ.10వేలు, తాండ్ర మహేష్ రూ.7,500, తాండ్ర నర్సింహులు రూ.7,500 చొప్పున మొత్తం రూ.50వేలు, నిందితుడికి ఇచ్చినట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి కృష్ణ నాయక్‌ను అరెస్ట్ చేసినట్లు రాధిక తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగి హోదాను దుర్వినియోగం చేసి ప్రజలను బెదిరించి అక్రమంగా డబ్బులు వసూలు చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

ఇజ్జత్ పోయేదానికి ఢిల్లీకి ఎందుకు వెళ్లాలి

తెలంగాణను పదేపదే కించ పరుస్తున్న రేవంత్ కాళేశ్వరంపై ప్రపంచమంతా అభినందిస్తే...విమర్శలా
కోటి ఎకరాల మాగాణంగా కెసిఆర్ తీర్చిదిద్దారు
బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనపై మేం చర్చకు సిద్ధమే
తేదీ సమయం చెబితే రావడానికి రెడీగా ఉన్నాం
మీడియా సమావేశంలో రేవంత్‌కు కెటిఆర్ సవాల్

హైదరాబాద్,జూలై1(జై భీమ్ న్యూస్) :

కాంగ్రెస్‌కు ఇచ్చిన అవకాశంలో 50 శాతం పూర్తయిందని.. ఇప్పటివరకు ఏం చేశారో ఆ పార్టీ చెప్పుకోలేకపోతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కేసీఆర్ అధికారం నుంచి దిగిపోయేనాటికి రూ.3.50లక్షల కోట్ల అప్పు మాత్రమే ఉందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అప్పుల కారణంగా దిల్లీకి వెళితే ఇజ్జత్ పోతోందంటున్న సీఎం.. 72 సార్లు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. రైతుభరోసా నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్ చేసిన విమర్శలపై ఆయన స్పందించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమా?అని సీఎం విసిరిన సవాల్‌ను తాను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. తేదీ, సమయం ఫిక్స్ చేయాలన్నారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా కేసీఆర్ తీర్చిదిద్దారు. 2014-15లో రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి 26లక్షల హెకార్లు మాత్రమే. కేసీఆర్ అధికారం నుంచి దిగేపోయే నాటికి ఆ సంఖ్య 59 లక్షల హెక్టార్లకు చేరింది. కాళేశ్వరం ప్రాజెక్టును చూసి ప్రపంచమంతా ఆశ్చర్యపోయింది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా ముందుకెళ్లి అద్భుతాలు చేశాం. హైదరాబాద్‌ను చూసి న్యూయార్క్‌లా ఉందని రజనీకాంత్ అన్నారు. ఇటీవల రాష్ట్ర పర్యటనకు వచ్చిన మేఘాలయ సీఎం కాన్రాడ్ సంగ్మా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను చూసి ఫోన్ చేసి అభినందించారు. ఫాక్స్‌కాన్ ఛైర్మన్ కూడా గతంలో హైదరాబాద్‌పై ప్రశంసలు కురింపించారు. సీఎం రేవంత్ పదేపదే రాష్ట్రాన్ని అవమానిస్తున్నారు. మమ్మల్ని దూషించండి, కేసులు పెట్టుకోండి.. కానీ తెలంగాణను దూషించవద్దు, ప్రజల మనోస్థైర్యాన్ని దెబ్బతీయవద్దు. ఇంతటి భావదారిద్ర్యం ఉన్న సీఎంను ఎప్పుడూ చూడలేదు. తెలంగాణ గొప్పతనం, ఎదుగుదల రేవంత్‌కు జీర్ణం కాకపోవచ్చు. పరిపాలన చేతగాక గత ప్రభుత్వంపై ఇంకా ఎన్ని రోజులు ఏడుపులు? సీఎం, డిప్యూటీ సీఎంకు అబద్దాలు చెప్పడంలో కూడా పొంతన లేదు. కాగ్ లెక్కలు నమ్మాలా? కాకి లెక్కలు నమ్మాలా? సీఎం, కుటుంబ సభ్యుల దోపిడీతో రాష్ట్రం ఆస్తులు కోల్పోతోంది. దండుపాళ్యం ముఠాలా కాంగ్రెస్ నేతలు దోచుకుంటున్నారు. రాహుల్ బంధు, పొంగులేటి బంధు, సోదరుల బంధు బంద్ చేయాలి. అబద్దాలు ఆడటం రేవంత్‌కు జన్మహక్కు. ఈసారి ఆయనకు ప్రతిపక్ష పాత్ర కూడా మిగలదు. అద్భుతమైన ప్రగతిభవన్ ఉంటే దాన్ని వదిలేసి రూ.200 కోట్లతో మరో క్యాంపు కార్యాలయం నిర్మించారు. కాంపౌండ్ వాల్ నిర్మాణానికే రూ.19 కోట్లు ఖర్చు చేశారు. కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధం. తేదీ, సమయం ఫిక్స్ చేయాలి. అసెంబ్లీనా?ప్రెస్‌క్లబ్‌లోనా?జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లోనా? ఎక్కడైనా నేను రెడీ. కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ ప్రకటించిన వరంగల్ చౌరస్తానా? 2లక్షల ఉద్యోగాలు అని రాహుల్‌గాంధీ డైలాగులు కొట్టిన అశోక్‌నగర్ చౌరస్తానా? మీరొస్తారో, రాహుల్‌గాంధీ వస్తారో రండి. మీ తప్పులను గణాంకాలతో సహా బయటపెడతాం. పాలనా వైఫల్యాలను ఎండగట్టకపోతే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకొంటా' అని రేవంత్‌కు కేటీఆర్ సవాల్ విసిరారు. మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేతలు సబితా ఇంద్రారెడ్డి, తలసాని తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వ వైద్యుల కీలక పాత్ర

నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం కృషి
డాక్టర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దామోదర

హైదరాబాద్,జూలై1(జై భీమ్ న్యూస్):

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులందరికీ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శుభాకాంక్షలు తెలిపారు. తమ నైపుణ్యం ద్వారా ప్రతి రోజూ వేల ప్రాణాలను డాక్టర్లు కాపాడుతున్నారని మంత్రి పేర్కొన్నారు. సమాజ ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వ వైద్యులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని, వారి సేవలు ఆరోగ్య వ్యవస్థకు ఎంతో కీలకమని అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో వైద్యులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆధునిక వైద్య సౌకర్యాలు, తగిన మానవ వనరులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తోందని తెలిపారు. ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో 440 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు, 1,616 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టులు, సుమారు 800 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేసినట్లు మంత్రి గుర్తు చేశారు. డాక్టర్లతో పాటు ఇతర పోస్టులను కూడా పెద్ద సంఖ్యలో భర్తీ చేశామని చెప్పారు. సుమారు 15 వేల పోస్టులు భర్తీ చేశామని తెలిపారు. ఉద్యోగాల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న డెంటిస్టుల ఆకాంక్షను నెరవేర్చుతూ 48 డెంటల్ సర్జన్ పోస్టులను భర్తీ చేశామని మంత్రి గుర్తు చేశారు. ఈ రెండున్నర సంవత్సరాల్లో సుమారు 1,300 మంది డాక్టర్లకు పదోన్నతులు కల్పించినట్లు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. డాక్టర్ల దశాబ్దకాల ఆకాంక్ష అయిన ఉస్మానియా నయా హాస్పిటల్ నిర్మాణాన్ని ప్రారంభించామని, అలాగే గాంధీ, ఉస్మానియా మెడికల్ కాలేజీల్లో నూతన హాస్టళ్ల నిర్మాణం పూర్తికావొచ్చిందని మంత్రి తెలిపారు. వైద్యులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న సెకండరీ హెల్త్ కేర్ డైరెక్టరేట్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్లు, ఇతర సిబ్బందికి మెరుగైన వర్క్ ఎన్విరాన్‌మెంట్ కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. జూనియర్ డాక్టర్ల స్టైఫండ్, సీనియర్ రెసిడెంట్ల గౌరవ వేతనాలను 15 శాతం మేర పెంచామని మంత్రి గుర్తు చేశారు. అ÷-దదె భవనాలు, పాత భవనాల్లో కొనసాగుతున్న మెడికల్ కాలేజీలు, హాస్పిటళ్లకు అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఆధునిక భవనాలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని స్పష్టం చేశారు. భవిష్యత్తులోనూ వైద్యుల సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా వైద్యులు తమ సేవలను కొనసాగించాలని కోరుతూ, డాక్టర్స్ డే సందర్భంగా మరోసారి రాష్ట్రంలోని వైద్యులందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

టూవీలర్‌ను ఢీకొన్న కాలేజీ బస్సు

మహిళ అక్కడికక్కడే మృతి

హైదరాబాద్,జూలై1(జై భీమ్ న్యూస్):

హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి జాతీయ రహదారిపై బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనంపై వెళుతున్న మహిళను ఓ కాలేజీ బస్సు ఢీకొనడంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపగా, జాతీయ రహదారిపై భారీ ట్రాఫిక్‌కు కారణమైంది. ఈ ఘటనపై సమాచారం అందగానే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కూకట్‌పల్లి హైవేపై వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని కాలేజీ బస్సు ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతతో మహిళ బస్సు కింద పడిపోయి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ప్రమాద సమయంలో రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. మృతురాలి వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడికాలేదు. ట్రాఫిక్ పోలీసులు రంగంలోకి దిగి రాకపోకలను క్రమబద్ధీకరించే ప్రయత్నాలు చేశారు. కొంతసేపు ఆ మార్గంలో తీవ్ర ట్రాఫిక్ జామ్ నెలకొనడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలను కూడా పరిశీలిస్తున్నారు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికానున్నాయి.

యూనివర్సిటీలో రెడ్ల పాలనకు చరమ గీతం పాడాలి ...!

వీసీ పరువు తీస్తున్న ఓఎస్డీ.
విశ్వ విద్యాలయ సొమ్మును ఓఎస్డీ రూపంలో దుబారాగా ఖర్చు చేస్తున్నారు.

కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-

కేయూ నియమాలకు విరుద్ధంగా నియమించిన ఓఎస్డీ పోస్ట్ ను తక్షనమే తొలగించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.బుధవారం కాకతీయ యూనివర్సిటీలో పరిశోధక విద్యార్థి, విద్యార్థి నాయకుడు కలకోట్ల సుమన్ మాట్లాడుతూ, కాకతీయ యూనివర్సిటీ ఓఎస్డి పదవిని వెంటనే తొలగించాలనీ ,గతంలో విద్యార్థి సంఘాల నాయకులు రిజిస్టర్ ఆచార్య వల్లూరి రామచంద్రం, కాకతీయ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ప్రతాప్ రెడ్డి కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందనీ. ఇచ్చి ఇన్ని రోజులు గడుస్తున్న ఓఎస్డీ పదవిని వెంకట్రామ రెడ్డి గారిని ఇంతవరకు తొలగించకుండా పైగా ఇటీవలే కొత్త వాహనాన్ని కూడా కేటాయించి యూనివర్సిటీ సొమ్మును వృధా చేయడం జరుగుతుంది. అసలు మన కాకతీయ యూనివర్సిటీ కి ఓఎస్డీ పదవి అవసరమే లేదన్నారు. ఓఎస్డీ వెంకట్రామి రెడ్డి యూనివర్సిటీ లో ఒంటెద్దు పాలన కొనసాగించటం జరుగుతుందని తెలిపినారు. ఉపకుల పతి ప్రతాపరెడ్డిని కలిసి మాట్లాడగా తనకేమీ తెలియదని కల్లబొల్లి కబుర్లు చెపుతున్నారని తెలిపినారు.యూనివర్సిటీ లో కనీసం సామాజిక న్యాయం లేకుండా చేస్తున్నారు.ఇది ఏమిటని మాట్లాడిన వారికి రిజిస్ట్రార్ తో భయశీ బ్రాంతులకు గురి చేస్తున్నారని అవేదన వ్యక్తం చేసినారు.యూనివర్సిటీ కి సంబంధించి అతి ముఖ్యమైన ఫైల్స్ సమీక్షించడంలో నచ్చని వారివి లేట్ చేస్తూ రిజిస్ట్రార్ కు ఏమి తెలవదని దళితున్ని అపహాస్యం చేస్తుందని అన్నారు . ఓఎస్డీ పదవి వల్ల రెడ్లకు తప్ప యూనివర్సిటీకి ఒరిగింది ఏమి లాభం లేదని అన్నారు. రిజిస్టర్ పదవిని కూడా తగ్గించడం అతని మీద పెత్తనం చలాయించడం చేస్తున్నాడని అన్నారు .వైస్ ఛాన్సలర్ వారానికి రెండు రోజులు యూనివర్సిటీ లో ఉండి ఓఎస్డీ ద్వారా తన పబ్బం గడపుకొంటూ , యూనివర్సిటీ ను నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు.కావున ఉపకులపతి ప్రతాపరెడ్డి వెంటనే ఓఎస్డీ పదవి నుండి వెంకట్రామ్ రెడ్డి తక్షణమే తొలగించాలని అన్నారు. లేనియెడల కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. తేదీ 01.07.2026..... కలకోట్ల. సుమన్, రీసెర్చ్ స్కాలర్, డిపార్ట్మెంట్ ఆఫ్ హెచ్ ఆర్ ఎం.

ఆదాయ సమీకరణపై దృష్టి సారించండి

ఆదాయం పెంపు, నిధుల సమీకరణలో నిర్లక్ష్యం వీడాలి
శాఖల వారీగా సామర్థ్యాన్ని పెంచుకోవాలి
అధికారులకు సిఎం రేవంత్ దిశానిర్దేశం

హైదరాబాద్,జూలై1(జై భీమ్ న్యూస్):

ఆదాయ సమీకరణపై అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర బడ్జెట్‌కు అనుగుణంగా లక్ష్యాలు సాధించాలంటే ఆదాయ సమీకరణపై సీరియస్‌గా దృష్టి సారించాలన్నారు. ఆదాయం పెంపు, నిధుల సమీకరణలో నిర్లక్ష్యం వీడాలని అన్నారు. హెచ్ఎండిఎ,టిజిఐఐసి, కమర్షియల్ ట్యాక్సెస్, ఎక్సైజ్‌తో పాటు వివిధ శాఖలకు సంబంధించి లీకేజీలు లేకుండా జాగ్రత వహించాలని సూచించారు. బుధవారం ఎమ్‌సీఆర్‌హెచ్‌ఆర్‌డీలో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ సమీకరణపై సమీక్ష నిర్వహించిన సీఎం.. అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఆదాయ సమీకరణకు సంబంధించి ఛేజింగ్ సెల్ నేర్పాటు చేసుకుని నిరంతరం ఫాలోఅప్ చేయాలన్నారు. అనుకున్న స్థాయిలో పనిచేయాలంటే శాఖలవారీగా డిపార్ట్‌మెంట్స్ సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవాలని సీఎం సూచించారు. ంఎ టెక్నాలజీని ఉపయోగించుకుని లబ్దిదారుల జాబితాను డీబీటీకి అనుసంధానం చేసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ ప్రాజెక్టులను, ఇతర పనులను పూర్తి చేసేందుకు అనుగుణంగా బ్జడెట్‌ను తయారు చేసుకోవాలన్నారు. భూసేకరణను మొదటి ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచనలు చేశారు. ఊహాజనిత బ్జడెట్ కాదని.. వాస్తవికత ఆధారంగానే బ్జడెట్‌ను రూపొందించుకోవాలని అధికారులకు తెలిపారు. వివిధ శాఖలకు అవసరమైన అన్ని రకాల సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఆదాయం పెంపు, నిధుల సమీకరణ విషయంలో నిర్లక్ష్యం వీడాల్సిందే అని మఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారులు రామకృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వీబీ జీ రామ్ జీ ని రద్దు చేయాలి

సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాసంఘాల ఆందోళన

ఖమ్మం,జూలై1(జై భీమ్ న్యూస్):

పేదలకు ఉపాధిని దూరం చేసే వీబీ జీ రామ్ జీ ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కారేపల్లి తాసీల్దార్ కార్యాలయం, ఎర్రబోడు, మాణిక్యారం, విశ్వనాధపల్లి, గాంధీనగర్, గాదెపాడు, చీమలపాడు గ్రామ పంచాయతీ కార్యాలయాల ఎదుట అందోళన చేపట్టారు. అంక్షలు లేకుండా పేదలకు ఉపాధి కల్పించాలని, రైతులకు నష్టదాయకమైన విద్యుత్ సవరణ చట్టం, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొండబోయిన నాగేశ్వరరావు, సీఐటీయూ మండల కన్వీనర్ కె.నరేంద్ర, రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణా ఉపాధి హామీని రద్దు చేసి వీబీ జీ రామ్ జీ పేరుతో పేదలకు ఉపాధి దూరం చేయుటకు పూనుకుందన్నారు. వీబీ జీ రామ్ జీ బిల్లును జులై 1 నుండి అమలు చేయనున్నట్లు ప్రకటించిందని, దీనిలో కేంద్రం 60 శాతం రాష్ట్రం 40 శాతం నిధులు భరాయించాలని పేర్కొనడం ఉపాధి కల్పన నుండి కేంద్రం దూరం జరగటమేనన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే రైతు భరోసా ఎగవేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా రైతు డిస్ట్రిబ్యూషన్ కంపెనీని ఏర్పాటు చేసి ఉచిత కరెంట్ కు మంగళం పాడే పరిస్థితిని తీసుకరానుందన్నారు. కేంద్ర, రాష్ట్ర పాలకుల తీరుపై పోరాటాలే శరణ్యమన్నారు. పోరాటాలతోనే పాలకుల దిగివచ్చి పేదలకు అనుకూల నిర్ణయాలు తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నేతలు పలువురు పాల్గొన్నారు.

వైఫల్యాలపై దృష్టి మరల్చే ఎత్తులు

రైతుల పేరుతో కొత్త డ్రామాలకు తెరతీసారు
అన్నదాతల అసలు సమస్యలపై పట్టింపేది
వైఫల్యాలపై చర్చకు సిద్ధంగా ఉన్నాం
సిఎం రేవతంంకు హరీష్ రావు సవాల్

హైదరాబాద్,జూలై1(జై భీమ్ న్యూస్) :

శిల్పకళావేదిక సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అగ్రనేత, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో పూర్తిగా విఫలమైందని, ఆ వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మరల్చేందుకే రేవంత్ రెడ్డి రైతుల పేరుతో కొత్త డ్రామాలకు తెరతీశారని మండిపడ్డారు. రైతు భరోసా పేరుతో కేవలం పబ్లిసిటీ స్టంట్లు చేస్తూ, అన్నదాతల అసలు సమస్యలను పక్కన పెట్టేసి గొప్పలు చెప్పుకోవడం తప్ప ఈ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి మాట్లాడేవన్నీ చేతగాని మాటలు, చెత్త వాగుడు తప్ప వాటి వల్ల రైతులకు కొత్తగా ఒరిగిందేమీ లేదన్నారు. ప్రభుత్వం చెబుతున్న లెక్కల్లోని డొల్లతనాన్ని హరీష్ రావు ఆధారాలతో సహా ఎండగట్టారు. ఒకే సభలో ఉంటూ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క రైతుల కోసం రూ.1.56 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెబితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం రూ.1.75 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెబుతున్నారని, అసలు వీరిద్దరిలో ఎవరి లెక్కలు నిజమని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో చేసింది ఏమీ లేదు కాబట్టే ఇద్దరూ ఇష్టం వచ్చినట్లు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. 2027 మార్చి 31 వరకు వ్యవసాయ రంగానికి చేసిన మొత్తం బ్జడెట్ కేటాయింపులే సుమారు రూ.82 వేల కోట్లు అయితే, జూన్ 2026 నాటికే లక్షా 56 వేల కోట్లు, లక్షా 75 వేల కోట్లు ఎలా ఖర్చు చేశారో సమాధానం చెప్పాలని నిలదీశారు. బ్జడెట్‌లో లేని డబ్బును ఖర్చు చేశారా? లేక రైతులను మభ్యపెట్టడానికి కల్పిత లెక్కలు చెబుతున్నారా? అని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్దాలను పదిసార్లు చెప్పినా అవి నిజాలు కావని, లేనివి ఉన్నట్లు చెప్తే రైతులు నమ్మరని హితవు పలికారు. ఎన్నికల సమయంలో ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఓట్లు అడిగారని, తీరా అధికారంలోకి వచ్చాక ఇప్పుడు కేవలం స్వల్పకాలిక రుణాలకే మాఫీ వర్తిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పడం రైతులను దారుణంగా మోసం చేయడం కాదా అని హరీష్ రావు ప్రశ్నించారు. ఇదే ముందే చెప్పి ఉంటే రైతులు కాంగ్రెస్‌ను నమ్మేవారా అని అడిగారు. మేనిఫెస్టోలో ఒక మాట, అధికారంలోకి వచ్చాక మరో మాట చెప్పడం కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఫేక్ ప్రచారాలు చేసుకోవడం ఆపి, రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో రైతులే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలను ఎలా గాలికి వదిలేశారో, అన్నదాతను ఎలా మోసం చేశారో నిరూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామని.. దీనిపై చర్చించేందుకు కేవలం అసెంబ్లీ మాత్రమే కాదు, ఏ వేదికపైనైనా తాము సిద్ధమని హరీష్ రావు సవాల్ విసిరారు.

నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

హైదరాబాద్,జూలై1(జై భీమ్ న్యూస్):

తెలంగాణ రాష్ట్ర మంత్రిమండలి సమావేశం జూలై 2వ తేదీన గురువారం మధ్యాహ్నం 3:00 గంటలకు జరగనుంది. హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని 6వ అంతస్తులో ఉన్న కేబినెట్ సమావేశ మందిరంలో ఈ 34వ మంత్రిమండలి సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ కేబినెట్ సమావేశం జరిగే సమయంలో అధికారులందరూ తప్పనిసరిగా హెడ్‌క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండాలని సిఎస్ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇకపోతే వివిధ అంశాలపై ఈ కేబినేట్‌లో చర్చించనున్నారు. ఇటీవలే కేంద్రం మూసీ ప్రక్షాళనకు ఆమోదం తెలిపింది. అలాగే మెట్రోకు కూడా పచ్చ జెండా ఊపింది. ఈ క్రమంలో ఎ లా ముందుకు వెళ్లాలన్నదానిపై చర్చించే అవకాశం ఉంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా సామాన్యుడి ఆయుధంగా Jai Bheem TV

ఫ్యామిలీ డ్రామాకు తోడు క్రైమ్ థ్రిల్లర్

ఆదర్శకుటుంబం స్టోరీపై చర్చ

విక్టరీ వెంకటేష్ హీరోగా, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కిస్తున్న ఆదర్శ కుటుంబంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు క్రైమ్ థ్రిల్లర్ అంశాలను జోడిస్తూ రూపొందుతున్న ఈ చిత్రం విడుదల తేదీని ఇటీవల చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. విక్టరీ వెంకటేష్ హీరోగా, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కిస్తున్న ఆదర్శ కుటుంబంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన మరో ఆసక్తికరమైన వార్త సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. సినిమాలో సుదీర్ఘంగా సాగే ఓ ట్రైన్ ఎపిసోడ్‌ను ప్రత్యేకంగా రూపొందించారట. సిట్యుయేషనల్ కామెడీతో నిండిన ఈ సన్నివేశం ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించేలా ఉంటుందని టాక్ వినిపిస్తోంది. ఇటీవలే ఈ ఎపిసోడ్ చిత్రీకరణ పూర్తయిందని, ఇందులో వెంకటేష్ తనదైన కామెడీ టైమింగ్‌తో ఆకట్టుకున్నారని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే ఈ విషయంపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్లను వినోదాత్మకంగా తెరకెక్కించడంలో త్రివిక్రమ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. మరోవైపు కామెడీ, భావోద్వేగ సన్నివేశాల్లో వెంకటేష్‌కు ఉన్న టైమింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఈ చిత్రంలో వెంకటేష్ సరసన శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో రూపొందుతున్న ఈ సినిమాను హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాత ఎస్. రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్నారు. సంగీత దర్శకుడు హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. ఇటీవల ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్లు ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో, ఈ సినిమాపై కూడా మంచి అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం 'ఆదర్శ కుటుంబం' షూటింగ్ శరవేగంగా కొనసాగుతున్నట్లు సమాచారం.

వారణాసి మేజర్ షూటింగ్ పూర్తి

మరో 80 రోజుల టాకీ పార్ట్ మిలిందన్న జక్కన్న

దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ చిత్రం 'వారణాసి' గురించి ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఫ్రాన్స్‌లో జరిగిన 'ఆర్ఆర్ఆర్' రీ-రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న రాజమౌళి ఈ వారణాసి సినిమా విషయాలపై స్పందించాడు. ఈ చిత్రానికి సంబంధించిన మేజర్ యాక్షన్ ఎపిసోడ్స్ షూటింగ్ ఇప్పటికే పూర్తయిందని, కేవలం 80 రోజుల టాకీ, చిన్నపాటి బ్యాలెన్స్ షూటింగ్ మాత్రమే మిగిలి ఉందని ఆయన స్పష్టం చేశారు. నిర్మాత పక్కనే ఉన్నందున ఎక్కువ విషయాలు చెప్పలేనని నవ్వుతూనే, ఈ ఏడాది సెప్టెంబర్ లేదా అక్టోబర్ కల్లా పూర్తి షూటింగ్‌ను ముగించేలాప్లాన్ చేస్తున్నట్లు రాజమౌళి పేర్కొన్నారు. మహేష్ బాబు, పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రియాంకా చోప్రా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం, అనుకున్న సమయానికే అంటే ఏప్రిల్ 7, 2027న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతోందని మేకర్స్ నమ్మకంగా ఉన్నారు. ఈ సినిమా కథాంశం గురించి వస్తున్న అప్‌డేట్స్ ప్రకారం, ఇది ఒక శివ భక్తుడి చుట్టూ తిరిగే అద్భుతమైన టైమ్-ట్రావెల్ అడ్వెంచర్ డ్రామా. విశ్వంలోనే అత్యంత శక్తివంతమైన ఒక అద్భుత వస్తువును కనుగొనడానికి శతాబ్దాల కాలంలో సాగే ప్రయాణమే ఈ చిత్రం. ఇందులో మహేష్ బాబు 'రుద్ర' అనే ప్రధాన పాత్రతో పాటు ఒక ప్రత్యేక ఎపిసోడ్‌లో 'శ్రీరాముడి'గా కూడా కనిపించనున్నారు. అలాగే ప్రియాంకా చోప్రా 'మందాకిని' పాత్రలో, పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' అనే నెగెటివ్ షేడ్స్ ఉన్న పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. గతంలో ఈ సినిమా రెండు భాగాలుగా వస్తుందని ప్రచారం జరిగినప్పటికీ, రాజమౌళి దీనిపై క్లారిటీ ఇస్తూ.. 'వారణాసి' రెండు భాగాలుగా కాకుండా సుమారు మూడు గంటల నిడివి గల ఒకే ఒక్క భారీ చిత్రంగా థియేటర్లలోకి రానుందని స్పష్టం చేశారు. మరోవైపు 'బాహుబలి 3'పై కూడా ఇటీవల ఇండస్ట్రీలో చర్చ నడుస్తున్నప్పటికీ, ప్రస్తుతానికి రాజమౌళి పూర్తి ఫోకస్ అంతా ఈ 'వారణాసి' చిత్రంపైనే ఉందని, 2027 ఏప్రిల్ రిలీజ్ టా÷-గ్గ÷ట్‌తో శరవేగంగా పనులు జరుగుతున్నాయని సమాచారం.

టాక్సిక్ నుంచి లేడీస్ అండీస్ గ్లింప్స్ విడుదల



రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ గ్లింప్స్ ఎట్టకేలకు ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో పీరియడ్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా తెరకెక్కుతున్న హై-బడ్జెట్ చిత్రం 'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్'. ఇప్పటివరకు యష్ లుక్స్, యాక్షన్‌తోనే సెన్సేషన్ క్రియేట్ చేసిన మేకర్స్, తాజాగా ఈ చిత్రంలోని పవర్‌ఫుల్ మహిళా పాత్రలను పరిచయం చేస్తూ మరింత బోల్డ్‌గా 'లేడీస్ అండ్ లేడీస్' గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ గ్లింప్స్ ఊహించని విధంగా అత్యంత బోల్డ్, రా అండ్ రస్టిక్ విజువల్స్‌తో సాగింది. చిత్రంలో నటిస్తున్న లేడీస్ అందరినీ గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో ఎంతో పవర్‌ఫుల్‌గా ప్రెజెంట్ చేశారు. నయనతార, కియారా అద్వానీ, హుమా ఖురేషి, తారా సుతారియా, మరియు రుక్మిణి వసంత్ లతో కూడిన ఈ భారీ లేడీ కాస్టింగ్ గ్లింప్స్‌లో మునుపెన్నడూ చూడని బోల్డ్ అవతార్లలో కనిపించి షాక్ ఇచ్చారు. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, అద్భుతమైన విజువల్స్ ఈ గ్లింప్స్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లాయి. 'డాడీ ఈజ్ హోమ్' అంటూ యష్ ఎంతటి పవర్‌ను చూపించాడో, ఈ లేడీ గ్యాంగ్ అంతకంటే ఎక్కువ 'టాక్సిక్'గా ఉండబోతోందని ఈ గ్లింప్స్ ద్వారా స్పష్టమైంది. కెవిఎన్ ప్రొడక్షన్స్ మరియు యష్‌కు చెందిన మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్లపై వెంకట్ కె. నారాయణ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ భారీ పాన్-ఇండియా చిత్రం ఆగస్ట్ 26, 2026 న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.



కర్ణాటక రాష్ట్రంలోని చింతామణిలో ఆర్టీసీ డ్రైవర్‌గా పనిచేస్తూ, కాలక్రమేణా ఒక చిత్ర నిర్మాతగా మారిన మెగా అభిమాని అంజనప్ప , 45 మంది తన స్నేహితులు, 'కాగితం పడవలు' చిత్రబృందంతో కలిసి చిరంజీవి పై ఉన్న అభిమానంతో, వందల కిలోమీటర్లు ప్రయాణించి మరీ హైదరాబాద్‌లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌కు చేరుకుని రక్తదానం చేశారు. 'రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి' అని మెగాస్టార్ చిరంజీవి ఇచ్చిన పిలుపును గుండెల్లో నింపుకుని, లక్షలాది మంది ప్రాణాలను కాపాడటంలో మెగాభిమానులు ఎప్పుడూ ముందుంటారని మరోసారి వారంతా నిరూపించారు. ఈ విషయం చిరంజీవి వరకు చేరడంతో ఆయన చాలా హ్యాపీగా ఫీలయ్యారు. విశేషం ఏంటంటే.. అంజనప్ప ఇంతవరకు చిరంజీవిని నేరుగా కలవలేదు. కేవలం చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌కు వచ్చి తన బాధ్యతగా తన చిత్ర బృందంతో కలిసి రక్తదానం చేసి వెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న చిరంజీవి.. సినిమా షూటింగ్, ఇతర సామాజిక కార్యక్రమాలతో తీరిక లేకుండా ఉన్నప్పటికీ.. అంజనప్ప అండ్ టీమ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ స్వయంగా ఒక లెటర్ పంపించారు. ప్రియమైన అంజనప్ప, గాయత్రమ్మ.. ఇంకా 'కాగితం పడవలు' చిత్రయూనిట్ సభ్యులకు.. మానవత్వాన్ని పరిమళింపజేస్తూ, సమాజం పట్ల మీ బాధ్యతను చాటుతూ మీరు చేపట్టిన రక్తదాన సేవా కార్యక్రమానికి నా హృదయపూర్వక అభినందనలు. ఈరోజు చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో 'కాగితం పడవలు' చిత్రయూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో మొత్తం 23 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవడం ఎంతో ఆనందాన్ని కలిగించింది. వైద్య కారణాల వల్ల రక్తదానం చేయలేకపోయిన వారు, ఈ మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములు కావాలనే సంకల్పంతో రావడం కూడా ప్రశంసనీయం.

ఆల్ఫా సెన్సార్ పూర్తి...3న విడుదల

శివ్ రావైల్ దర్శకత్వంలో, అలియా భట్, శర్వరి ప్రధాన పాత్రలు పోషిస్తున్న భారీ యాక్షన్ మూవీ 'ఆల్ఫా'. జులై 3న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సినిమా తాజాగా సెన్సార్ పనులు పూర్తి చేసుకుంది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు ఇప్పటికే యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. సినిమాలో కొన్ని మార్పులు చేయాలని కోరింది. ద్వితీయార్ధంలో వచ్చే కొన్ని సన్నివేశాల తీవ్రతను తగ్గించి, ప్రత్యామ్నాయ దృశ్యాలను పెట్టాలని సూచించింది. ప్రథమార్ధంలోని ఓ డైలాగ్‌ను తొలగించి, మరో రెండు సంఘటనల విజువల్స్‌ను తగ్గించాలని ఆదేశించింది. మద్యం తీసుకునే సన్నివేశాల్లో గమనిక వేయాలని, మూవీలోని అన్ని పాటలకూ సబ్‌టైటిల్స్ జోడించాలని కోరింది. సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్ కోసం వారి తల్లిదండ్రుల నుంచి అనుమతి లేఖను సమర్పించాలని ఆదేశించింది. తాజాగా ఆల్ఫా ఈ పనులన్నీ పూర్తి చేసుకుంది. ఈ భారీ యాక్షన్ సినిమా నిడివి 2 గంటల 20 నిమిషాల 48 సెకన్లు. ఆదిత్య చోప్రా నిర్మించిన ఈ మూవీలో బాబీ దియోల్, అనిల్ కపూర్ కీలక పాత్రలు పోషిస్తుండగా, హృతిక్ రోషన్ అతిథి పాత్రలో కనిపించనున్నారు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM